జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం | 25 | జనవరి | 2025 ◆ పేజీలు : 14



# ఆడపిల్లలు చదువుకుంటే ఏదైనా సాధ్యమే

- మార్చి 8 వరకు మహిళా సాధికారత కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- తల్లిదండ్రులు అమ్మాయిల పట్ల వివక్ష విడనాడాలి
- ఆడపిల్లలకు ఆస్తి హక్కు చట్టాలు పటిష్టంగా ఉన్నాయి
- తల్లిదండ్రులు తమ ఆస్తిలో పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపొద్దు
- జిల్లా న్యాయ సేవా అధారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి దీప్తి



2 లో...



2 లో..

# బట్టీలో వెట్టి... అధికారుల కొరడా...

- గూడూరు శివారు ఇటుక బట్టీల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన సబ్ కలెక్టర్, డిఎస్పి
- 12 మంది వలస కార్మికులు, 4 గురు బాలకార్మికలకు విముక్తి
- గోడు వెళ్ళబోసుకున్న కార్మికులు
- సొంత గ్రామాలకు పంపిన అధికారులు
- బట్టి యజమాని రమణయ్య పై కేసు నమోదు

పొట్టకూటి కోసం వలస వచ్చిన కార్మికులు వారు... కాస్తయినా పని దొరికితే తమ కడుపులు నిండడం తో పాటు... పిల్లల భవిష్యత్తుకు ఆసరా గా నాలుగు కాసులు వెనకేసుకోవచ్చు అన్న ఆశ తో రాష్ట్రాలు దాటి వచ్చారు.... తమ రక్తాన్ని స్వేదంగా మార్చి ఒళ్ళు వంచి పనిచేసేందుకు సిద్ధపడ్డారు... వారి అవసరాన్ని ఆసరాగా చేసుకున్న ఇటుక బట్టి యజమాని శ్రమ దోపిడీకి పాల్పడ్డాడు... తెల్లవారుజామున 3:00 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు పనిచేపిస్తూన్నాడు... కడుపునిండా తిండి కనీస సౌకర్యాలు లేకుండా కార్మికులు అల్లాడారు... అక్కడ కార్మిక చట్టాలు నల్ల మట్టిలో కూరుకుపోయాయి.... వారి దుస్థితి తెలిసి అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదు చేయడంతో అధికారులు కదిలారు... ఆకస్మిక తనిఖీలు చేసి, వెట్టి చాకిరి నుండి కార్మికులకు విముక్తి కలిగించి.... బట్టి యజమానిపై కేసు నమోదు చేసిన సంఘటన మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది.

◆ మిర్యాలగూడ, ప్రజాజ్యోతి



# ప్రభుత్వంపై ప్రజలే తిరగబడుతున్నారు

- అందుకు గ్రామ సభల్లో ప్రజల అభిప్రాయాలే నిదర్శనం
- ఎన్ని కుట్రలు చేసినా వ్యతిరేకతను అణచివేయలేరు
- మోసపోయిన రైతంగం తరుపున కేటీఆర్ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం
- జిల్లా మంత్రికి దోచుకోవడం, దాచుకోవడనే సరిపోతుంది
- రైతులను మోసం చేసూ మిలర్ల దగ్గర కమిషన్ తీసుకుంటున్నారు
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రజలే తిరగబడుతున్నారని, అందుకు గ్రామసభల్లో ప్రజల అభిప్రాయాలే నిదర్శనమని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన నల్గొండ బిఆర్ఎస్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా మాజీ శాసనసభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన రైతుల్లో, ప్రజల్లో వ్యతిరేకతను అణిచివేయలేరని విమర్శించారు. ప్రభుత్వం పై ప్రజలే తిరగబడుతునారని,ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలే నీలాదీస్తున్నారని పేర్కొన్నారు.పోరాటాలకు సిద్ధపడిన

మిగతా 2 లో...

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- సాగుభూమి ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.12 వేలు
- దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మారుస్తాం
- డిండి ఎత్తిపోతల పథకానికి 1860 కోట్ల నిధుల మంజూరు
- ఎమ్మెల్యే బాలు నాయక్



నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

ప్రజలు అందించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ తెలిపారు. శుక్రవారం కొండమల్లేపల్లి, పిఏ పల్లి మండల కేంద్రాలలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. దరఖాస్తులు ఇవ్వని వారు ఎవరైనా ఉంటే వారి వద్ద నుండి కూడా

మిగతా 2 లో...

# నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన



3 లో..

# గందరగోళంగా లబ్ధిదారుల ఎంపిక



3 లో...

# ఆడపిల్లలు చదువుకుంటే ఏదైనా సాధ్యమే



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

ఆడ పిల్లలను చదివించాలని, వారు చదువు కుంటే ఏదైనా సాధ్యమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. ప్రధాన మంత్రి, ఉపాధ్యాయులు కావాలన్నా లక్ష్యాలను తేలికగా సాధించగలరని అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణం లోని క్లాక్ టవర్ వద్ద నుండి విద్యార్థినుల, మహిళలు తో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో పై ఏర్పాటుచేసిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. చదువు వలన కలిగే లాభాలను, ఎందుకోసం చదువుకోవాలి అనే విషయాల పట్ల కలెక్టరు విద్యార్థులను అడిగి వారిలో ఆసక్తి కలిగించారు. 2015 నుండి ప్రారంభమైన జాతీయ బాలికా దినోత్సవం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో మహిళలకు, విద్యార్థినులకు వచ్చే మార్చి 8 వ తేదీ వరకు భ్రూణ హత్యలను నివారించడం, బాలికా విద్యను పోత్సహించడం, మహిళా సాధికారత దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారతను పోత్సహించడం దీని లక్ష్యాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిలలను చదివించడంలో అశ్రద్ధ వహించకుండా వారికి ఏ రంగంలో ఇష్టముంటే వాటిలో వారిని ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవా అధారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల పెంపకంలో అమ్మాయిల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా అన్ని రంగాలలో సమానంగా పోత్సహించాలని అన్నారు. ఆడపిల్లలకు ఆస్తి హక్కు చట్టాలు పటిష్టంగా ఉన్నాయని, తల్లిదండులు తమ ఆస్తిలో పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపవద్దని అన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, చదువు ద్వరానే సాదధికారత సాధ్యమని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణవేణి, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ మోహన్ రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వెంకన్న, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి సరిత, సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# బట్టీలో "వెట్టి "పై... అధికారుల కొరడా

**మిర్యాలగూడ, జనవరి 24,( ప్రజాజ్యోతి ):**

పొట్టకూటి కోసం వలస వచ్చిన కార్మికులు వారు... కాస్తయినా పని దొరికితే తమ కడుపులు నిండడంతో పాటు... పిల్లల భవిష్యత్తుకు ఆసరా గా నాలుగు కాసులు వెనకేసుకోవచ్చు అన్న ఆశతో రాష్ట్రాలు దాటి వచ్చారు....తమ రక్తాన్ని స్వేదంగా మార్చి ఒళ్ళు వంచి పనిచేసేందుకు సిద్ధపడ్డారు... వారి అవసరాన్ని ఆసరాగా చేసుకున్న ఇటుక బట్టి యజమాని శ్రమ దోపిడీకి పాల్పడ్డాడు.. తెల్లవారుజామున 3:00 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు పనిచేపిస్తూన్నాడు... కడుపు నిండా తిండి కనీస సౌకర్యాలు లేకుండా కార్మికులు అల్లాడారు... అక్కడ కార్మిక చట్టాలు నల్ల మట్టిలో కూరుకుపోయాయి.... వారి దుస్థితి తెలిసి అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదు చేయడంతో అధికారులు కదిలారు... ఆకస్మిక తనిఖీలు చేసి, వెట్టి చాకిరి నుండి కార్మికులకు విముక్తి కలిగించి....బట్టి యజమానిపై కేసు నమోదు చేసిన సంఘటన మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే... గూడూరు గ్రామ శివారులో తిరుమల బ్రిక్స్ కంపెనీలో శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు లు తమ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇటుక బట్టీలో వెట్టిచాకిరి చేస్తున్న 12 మంది ఒరిస్సా కార్మికులను, ముగ్గురు బాలా కార్మికులను గుర్తించారు. తనిఖీల సందర్భంగా కార్మికులు తమ గోడును అధికారులకు వెల్లడించారు. తెల్లవారుజామున మూడు గంటల నుండి పనులు చేయిస్తున్నారని, ఉదయం 11 గంటలకు అల్పాహారం, రాత్రి 11 గంటలకు భోజనం పెడుతున్నారని ఓ మహిళా కూలి తమ ఆవేదన వ్యక్తం చేసింది. ఇంత పని చేస్తే వారానికి తమకు దక్కేది కేవలం 400 రూపాయలే అని, కనీస సౌకర్యాలు కూడా బట్టీల వద్ద లేవని, బాత్రూములు లేకపోవడంతో మహిళా కూలీల ఇబ్బందులు వర్ణనాతీతమని, తమ పిల్లలకు పాఠశాల సౌకర్యం లేకపోవడంతో వారు కూడా పనిలో ఉండాల్సిన దుస్థితి ఉందని తమ బాధలు ఏకరువు పెట్టారు. స్పందించిన అధికారులు వారికి విముక్తి కల్పిస్తూ నల్లగొండ శిశు సంరక్షణ శాఖ కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి వారి సొంత ప్రాంతాలకు తరలించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బాల కార్మికులు ఐదు సంవత్సరాల సాయి మహానంద, ఆరు సంవత్సరాల రింకి, ఆరోహి కుమార్ లతో వెట్టిచాకిరి చేయిస్తున్న బట్టిల యజమాని యాగంటి రమణయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇటుక బట్టీలు వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేశారని దానికి నాలా అనుమతి, పర్యావరణ, గ్రామపంచాయతీ ల అనుమతి, మైనింగ్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లు లేనట్టు తమ దృష్టికి వచ్చిందని దానిపై విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. వాటిపై వివరణ కోరుతూ బట్టి యజమానికి నోటీసులు జారీ చేస్తామని, సరైన సమాధానం రాకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటితో పాటు మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు, సౌకర్యాలు కల్పించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, అధికారి శేషారత్నం, రూరల్ ఎస్సై లోకేష్, ఆపరేషన్ స్మైల్ ఎస్సై శ్రీనివాస్ నాయక్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వంపై ప్రజలే తిరగబడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలకు నాయకత్వం వహించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కాంగ్రెస్,బీజేపీ లు కలిసి ప్రజలను దోచుకుంటున్నారని తెలియజేశారు. ఈ పరిస్థితిల్లో తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు కోసమే కెసిఆర్ నీలబడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతంగం తరుపున కేటీఆర్ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం అవుతున్నామన్నారు. కరెంట్ కోతలు, ఎరువుల కొరత,రైతు బంధు ,రుణమాఫీ పై రైతులు ప్రభుత్వం పై తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. క్లాక్ టవర్ లో ధర్నా కు సిద్ధంగా ఉన్నామన్నారు. అడ్డుకోవాలని ప్రభుత్వం చూసిన, కోర్ట్ తమకు అండగా నిలిచిందని తెలిపారు. కోర్టు అనుమతితో సభ ను ఈ నెల 28 వ తేదీన 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నాం. దీనికి పోలీస్ యంత్రంగం, అధికారులు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ జిల్లా మంత్రికి దోచుకోవడం, దాచుకోవడనే సరిపోతుంది. రైతులను మోసం చేస్తూ మిలర్ల దగ్గర కమిషన్ తీసుకుంటున్నారు. జిల్లా రైతులను వెయ్యి కోట్ల వరకు మోసం చేశారని అన్నారు. గతంలో కెసిఆర్ ఇచ్చిన నిధులతోను పనులు ముందుకు పోతలేవు.జిల్లా ప్రజలు గమనించాలన్నారు.తుమ్మల నాగేశ్వర్ రావు మీకు దైర్యం ఉంటే వ్యవసాయం శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తే ఇప్పటి వరకు కొన్న ధాన్యం ఎంతనో చెల్లించిన బోనస్ ఎంతనో మంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు.ఏ ముఖం పెట్టుకుని రైతుల విషయం మట్లాడుతున్నారో చెప్పాలి. ఆంధ్ర నుంచి కొట్లాడి కృష్ణా నీళ్లు తెచ్చి పారించిన ఘనత మాదన్నారు.40 లక్షల టన్నుల ధాన్యం పండించి,నల్లగొండ ను అన్నపూర్ణగా మార్చిన ఘనత మాది. అందుకే ప్రజల్లోకి దైర్యంగా వస్తున్నాము.ఇప్పటికే మూడు సార్లు దరఖాస్తు చేస్తే ఆవి ఎటూ పోయాయి. దరఖాస్తు ఫారలు కూడా అమ్ముకునే దౌర్భాగ్యులు కాంగ్రెస్ నేతలు. మళ్ళా దరఖాస్తులు ఎందుకో చేసుకోవాలి చెప్పాలని ఏద్దెవ చేశారు. ఐటీ లో మూడు లక్షల ఉద్యోగాలు ఉంటే కేటీర్ 9 లక్షలకు చేర్చారు.40 వేల కోట్ల ఐటీ ఎగుమతుల నుంచి 2.40 లక్షల కోట్లకు పెంచిన ఘనత కేటిఆర్ ది. దావోస్ లో పెట్టుబడులన్నీ ఇంతకు ముందు కేటీఆర్ హయాంలోనే జరిగాయన్నారు. దావోస్ వేదికగా మెగాతో ఒప్పందం డెస్టినేషన్ పెళ్లిలా ఉన్నది. ప్రభుత్వ తీరుతో తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుంది. టీ ఎస్, ఐపాస్ ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పించిన ఘనత కేటీఆర్ దే, అధికారం శాశ్వతం కాదు అని ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ, సూర్యాపేట జిల్లాల పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, నల్గొండ మాజీ జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు గొంగడి సునీత మహేందర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, చిరుమర్తి లింగయ్య, పైళ్ళ శేఖర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, ఒంటెద్దు నరసింహారెడ్డి, కల్లుగీత రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్,మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ ఎంపీపీలు ఎస్కే కరీం పాషా, నారబోయిన బిక్షం, మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య కౌన్సిలర్ మారగోని గణేష్,కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, రంజిత్, మాజీ ఎంపిటిసిలు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, బడుపుల శంకర్, మైనార్టీ ఇన్చార్జ్ అన్వర్ పాషా, కొండ్ర స్వరూప, కడారి కృష్ణయ్య, పెరికె యాదయ్య, పేర్ల అశోక్, కంకణాల వెంకటరెడ్డి, కౌకూరు వీరాచారి, గంజి రాజేందర్, కోట్ల జయపాల్ రెడ్డి, విద్యార్థి నాయకులు నాగార్జున, కుందూరు ప్రవీణ్ రెడ్డి, బొజ్జ వెంకన్న, ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి...)

దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, నిజమైన అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక సంవత్సరానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, మీకోసమే ఈ ప్రభుత్వం ఉందని, దేశంలోనే ఒక సంవత్సర కాలంలో ఏ ప్రభుత్వం చేయని పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం రైతుబంధు క్రింద రోడ్లు, వెంచర్లు, గుట్టలు, కొండలు వంటి వ్యవసాయ యోగ్యం కాని భూములకు 25 వేల కోట్లు వ్యర్థం చేసిందని అన్నారు. సాగుభూమి అయిన ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున జనవరి 26 నుండి అమలు చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. భూమి లేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అందించి నిరుపేద రైతు కూలీలకు అండగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. పేదవారికి సరైన వైద్య సౌకర్యాలు అందించాలనేదే మా ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల నుండి 200 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు, అలాగే కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. సాగునీటి రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని, ఏదుల నుండి డిండికి ఎత్తిపోతల పథకానికి గాను 1860 కోట్ల నిధుల మంజూరి ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ పథకం ద్వారా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సంబంధించి 3 లక్షల 50 వేల ఎకరాలు సాగులోకి రావడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం అని, ఈ ప్రక్రియ ఏ ఒక్క రోజుతో కూడా ఆగిపోదని, ఆఖరి పేదవారి వరకు కూడా ఈ పథకాలను అందించడం ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని, గ్రామ సభలలో దరఖాస్తులు అందించలేకపోయిన వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందించవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మీ ఇంటి వద్దకే రావాలనే ఉద్దేశంతో ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తులపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి, పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తదితర పథకాల కింద గ్రామ సభలలో చదువుతున్న జాబితా ఖరారు అయినది కాదని, ప్రజా పాలన, కులగణన, గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే చదవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్కరికి రేషన్ కార్డు కానీ, ఇందిరమ్మ ఇండ్లు గాని మంజూరు చేయలేదని, ప్రజలు ఎవరు అపోహలకు గురికా వద్దన్నారు. అనంతరం పిఏ పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూలులో వాటర్ ప్లాంట్ ను శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమాలలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ మౌనిక, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

# అర్జీల వెల్లువ

--గ్రామ, వార్డు సభల్లో వేలాదిగా దరఖాస్తులు

--కొన్ని చోట్ల అధికారులతో వాగ్వాదాలు

--సంక్షేమ పథకాల కోసం తప్పని తిప్పలు

--పూర్తి అయినా ప్రజాపాలన సభలు

-- 1027 గ్రామ సభలు.. 117644 దరఖాస్తులు



నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం జిల్లా ప్రజల నుంచి అర్జీలు వేలాదిగా వెల్లువెత్తాయి. గత నాలుగు రోజులుగా జిల్లాలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అర్హుల జాబితాను ఆయా గ్రామాలు, వార్డు ప్రజా పాలన సభల్లో అధికారులు వెల్లడించారు. సభలను 24 వరకు పూర్తి చేసి 26 నుంచి అర్హులకు పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. నల్లగొండ జిల్లాలోని 844 గ్రామపంచాయతీలు,8 మున్సిపాలిటీలలో మొత్తం 1027 గ్రామసభలు నిర్వహించారు. జాబితాలో తమ పేర్లు లేవంటూ వందలాది దరఖాస్తులు అధికారులకు అందాయి. ప్రతీ సభలో పదుల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఈ అర్జీలపైనా మరోమారు అర్హుల గుర్తింపు చేయాల్సిందిగా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో సభల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులు సైతం మరోసారి ఆన్లైన్ నమోదు చేసి క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేశాకే అర్హులుగా ఉంటేనే పథకాలు వర్తింపజేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**మళ్లీ పరిశీలించాల్సిందే...**

నల్గొండ జిల్లాలో ప్రజాపాలన గ్రామసభలో ఆయా పథకాల కింద కొత్తగా 117644 దరఖాస్తులు వచ్చాయి. అందులో రైతు భరోసాకు 844, రేషన్ కార్డులకు 53,844, ఇందిరమ్మ ఇండ్లు 47,471, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 15,485 వచ్చాయి. చివరి రోజైనా శుక్రవారం రైతు భరోసా 543, రేషన్ కార్డులు 13,610, ఇందిరమ్మ ఇండ్లు 13,910, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 14641 దరఖాస్తులు రాగా వీటిని మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది. ఇక పట్టణాల్లోని వార్డుల్లోనూ వేలాదిగా దరఖాస్తులు వచ్చాయి.

**రేషన్ కార్డులకే అధికం...**

గత 4 రోజులుగా జరిగిన గ్రామ, వార్డు సభల్లో రేషన్ కార్డుల కోసమే వినతులు అధికంగా వచ్చాయి. గత సర్కారులో ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం నిరీక్షించడంతో ప్రస్తుతం పెద్దయెత్తున 53,844 దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా కోసం వినతులు ఉన్నాయి. చాలాచోట్ల తమ పేర్లు అర్హుల జాబితాలో లేవంటూ నిరసనలకు దిగుతున్నారు. దీంతో అధికారులు, ప్రజల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నల్లగొండ జిల్లాలోని నల్లగొండ పట్టణంలోని కొన్ని వార్డులతో పాటు నకిరేకల్, నార్కెట్ పల్లి, కట్టంగూరు, మునుగోడు, మర్రిగూడ, శాలిగౌరారం, దేవరకొండ, దామరచర్ల, అడవిదేవులపల్లి, మాడుగుల పల్లి, తిప్పర్తి ఇలా జిల్లాలోని దాదాపు అన్ని మండలాలలో ప్రజలు నిరసనలు తెలిపారు. ఇక కొన్ని చోట్ల మొక్కుబడిగా సభలు నిర్వహిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. దీంతో అధికారులు సమాధానం ఇవ్వలేక సతమతం అయ్యారు. మరోవైపు గ్రామాల్లో అనర్హులను ఎంపిక చేశారంటూ విమర్శలు రావడంపై ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఇతర జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వస్తున్న అర్జీలపైనా వివరాలు తీసుకుంటున్నారు. ఇది ఖరారైన జాబితా కాదని జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వీలుందని ప్రజలకు స్పష్టం చేశారు.కాగా పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడంతో సభల్లో గందరగోళం నెలకొంది.

**కనగల్ మండలంలో నిరసన...**

అనర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, ఏ జాబితాలో చూసినా కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లే ఉన్నాయని కనగల్ మండలంలోని బుడమర్లపల్లిలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. గత సర్పంచ్ చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఉద్దేశ్య పూర్వకంగా అపుతున్నారని కారింగు జానయ్య ఫిర్యాదు చేసారు. జాబితాలో అర్హుల పేర్లు లేకపోవడంతో తాసిల్దార్ ను అడ్డుకున్నారు.

**ప్రజల్లో అసహనం..**

అర్హుల జాబితాపై ప్రజల్లో అసహనం నెలకొంది. ఇప్పటికే ప్రజాపాలన, సామాజిక ఆర్థిక రాజకీయ కుల గణన సమయంలోనూ వివరాలు వెల్లడించారు. మళ్లీ దరఖాస్తులు ఇవ్వాలంటూ కోరడంతో అసహనం నెలకొంది. ఇప్పటికే రెండుసార్లు తీసుకోవడం, గతంలోనూ మీ సేవ కేంద్రాలు, ఆన్ లైన్లోనూ రేషన్ కార్డుల కోసం పెండింగ్లో ఉన్నాయి. దీంతో ఎన్నిసార్లు అర్జీలు ఇవ్వాలంటూ ప్రశ్నిస్తున్నారు. చాలామంది అనర్హులే ఉన్నారని, అన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించాకే తాజా జాబితా రూపొందించామంటూ అధికారులు చెబుతున్నారు.

## గందరగోళంగా లబ్ధిదారుల ఎంపిక

**రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా లాంటి పథకాలుఎవరికి ఇస్తున్నారు అని ప్రశ్నించిన ప్రజలు**

**మా దరఖాస్తులన్నీ ఎక్కడ పెట్టారని ప్రశ్నిస్తున్న జనం**

**గ్రామ సభల్లో నిలదీస్తున్న ప్రజలు**

మునగాల, జనవరి 24 (ప్రజాజ్యోతి):

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా లాంటి సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదంటూ గ్రామసభలలో అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. మునగాల మండల కేంద్రంలో అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో రేషన్ కార్డులు, ఇండ్ల కోసం, ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరి పేర్లు మాత్రమే ఉన్నాయని వాటిలో కూడా ఇంకా గ్రామ సభలో విచారణ చేస్తున్నారు. దీనితో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకం రానివారు అధికారులను నిలదీశారు. ముఖ్యంగా ఆత్మీయ భరోసా పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రత్యేక పాత్ర పోషించి తన సొంత వారికి తనకి అనుకూలమైన వారికి మాత్రమే ఈ పథకం వర్తించే విధంగా చేశారని ప్రజలు అధికారులను నిలదీశారు. ప్రభుత్వం 2023 సంవత్సరంలో 20 రోజుల పని చేసి ఉండాలి అన్న నిబంధన, భూమిలేని వారికి ఈ పథకం పెట్టారని, ఆ నిబంధన ప్రకారము పేర్లు ఎంపిక చేస్తామని చెబుతూనే ప్రకటించిన లబ్ధిదారులలో రైతులు కూడా ఉండడం విశేషం. గ్రామ సభకు వచ్చిన కొందరు తమకు 2023 సంవత్సరంలో తగినన్ని రోజులు పని కల్పించలేదని ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన ఘనకార్యానికి మేము నష్టపోయామని వెంటనే ఫీల్డ్ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించుకున్నారు. ఈ నాలుగు పథకాలలో పేరు రానివారు మళ్లీ దరఖాస్తు పెట్టుకోవాలని అధికారులు సూచించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ,వ్యవసాయ విస్తరణ అధికారి బుంగరాజు, ఏపీవో శైలజ, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, ఉప్పుల యుగంధర్ రెడ్డి, చింతకాయల నాగరాజు, సెట్టిగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదరావ్, సామాజిక కార్యకర్త గంధం సైదులు, భీమ భంగ శంకర్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ మునగాల గ్రామశాఖ అధ్యక్షులు ఉదుం కృష్ణ, ఎల్ నాగబాబు,సిపిఐ నాయకులు దేవర వెంకటరెడ్డి, మరియు ఇతర పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 08.00 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 10.00 గంటలకు నల్గొండ పట్టణంలోని బీటీ మార్కెట్ కు చేరుకుంటారు. బీటీ మార్కెట్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేస్తారు. 10.30 గంటలకు బీటీ మార్కెట్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన స్ట్రీట్ ఫుడ్ కోర్టును ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 10.45 గంటలకు నల్గొండ పట్టణంలోని బీటీఎస్ లో అంబేద్కర్ భవనంలో నిర్మించిన అదనపు హాల్ ను ప్రారంభిస్తారు. 11.30 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.15 గంటలకు నల్గొండ మున్సిపాలిటీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కౌన్సిల్ హాల్ ను ప్రారంభించి అనంతరం కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారు. తదుపరి 3 గంటలకు నల్గొండ నుంచి బయలుదేరి సాయంత్రం 5.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

# నల్గొండలో అట్టహాసంగా జర్నలిస్టు క్రీడలు

--ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

-- అర్హులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు వెల్లడి

-- జర్నలిస్టులంతా కలిసికట్టుగా ఉండాలని వ్యాఖ్య

--నేడు కూడా కొనసాగునున్న క్రీడలు





నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

నల్లగొండ జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల క్రీడోత్సవాలను నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. రెండు రోజులపాటు వివిధ క్రీడాంశాల్లో నిర్వహించే ఆటల పోటీలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లతో కలిసి ఆయన లాంచనంగా ప్రారంభించారు. పలు క్రీడాంశాల్లో పేర్లు పెద్ద ఎత్తున నమోదు చేసుకున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో, ఫోటోగ్రాఫర్, డెస్క్ జర్నలిస్టులు, జర్నలిస్టులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీడలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీని వాస్ రెడ్డి తదితర అతిథులు ఆ క్రీడాంశాలలో పాల్గొనడం ద్వారా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో జర్నలిస్టులకు క్రీడా పోటీ లు నిర్వహించడం అభినందనీ యమన్నారు. ప్రతినిత్యం వృత్తిరీత్యా ఒత్తిడిలో మునిగి తేలే జర్నలిస్టులకు అడపాదడపా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా ఉల్లాసాన్ని కలిగించి మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలు మానసి కోలాసానికి కాకుండా దేహ దారుఢ్యాన్ని కూడా ఉపకరించే అవకాశం ఉన్నందున నల్గొండ ప్రెస్ క్లబ్ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తో పాటు తామంతా సానుకూల ధోరణితో ఉన్నట్లు, త్వరలోనే అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ నల్లగొండ పట్టణంలో ఇంటి స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ పట్టణ కాంగ్రె స్ అధ్యక్షుడు గుమ్ము ల మోహన్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని క్రీడలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని వ్యాఖ్యానించారు. జర్నలిజంలో వివిధ రంగాలలో పనిచేసే జర్నలి స్టులం దరూ ఈ క్రీడా పోటీల ద్వా రా ఐక్యమత్యం చాటువచ్చని ఆ క్రమంలోనే జర్న లిస్టుల మధ్య సహజంగా ఉండే చిన్నచిన్న పొరపొచ్చాల వంటివి సమసిపోయే అవకాశం ఉంటుందని వివరించారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టులంతా ఐకమత్యం గా ఉండి ఇంటి స్థలాలు సాధించు కోవాలని అందుకు తమంత సంపూర్ణమైన సహకారం అందిస్తామని ప్రకటించారు. అదే సందర్భంలో నల్లగొండలో ప్రెస్ క్లబ్ కోసం ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తాత్కాలిక భవనం సమకూర్చడం జరిగిందని, అతి త్వరలో శాశ్వత భవనం కూడా నల్లగొండ ప్రెస్ క్లబ్ సమకూర్చేందుకు తమవంతు ప్రయత్నం కొనసాగిస్తామని, అందుకు జర్నలిస్టులంతా ఐక్యమత్యంతో కొనసాగాల్సిన అవశ్యకత ఉందని సూచించారు. అంతకుముందు నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్య దర్శులు పులి మామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్ లు మాట్లాడుతూ నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం లో క్రీడలు ప్రారంభించేందుకు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలి యజేశారు. నల్లగొండ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పడిన 24 గంటల్లోనే తాత్కాలిక భవనంతో పాటు ఫర్నిచర్ కూడా సమకూర్చిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్ముల మోహన్ రెడ్డిలకు జర్నలిస్టుల తరఫున హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి గతంలోనే జర్నలిస్టుల కు హామీ ఇచ్చినందున నల్లగొండ ప్రెస్ క్లబ్ శాశ్వత భవ నంతో పాటు జర్నలిస్టులకు ఇంటి స్థలాల విష యంలో సాధ్య మైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కుంభం నర్సిరెడ్డి, నల్లగొండ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు, నల్లగొండ ప్రెస్ క్లబ్ సలహాదారు గుండగోని జయ శంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు, నల్లగొండ ప్రెస్ క్లబ్ సలహాదారు ఫహీమొద్దీన్, మహిళా ప్రతినిధి మేకల వరుణమ్మ, నల్లగొండ ప్రెస్ క్లబ్ కోశాధికారి దండంపల్లి రవికు మార్, క్రీడల కన్వీనర్ మధు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, సల్వాది జానయ్య, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లి మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు కుశలవాచారి, సలీం, మధు, వినోద్, జానీ, కత్తుల యాదగిరి, కత్తుల హరి, సలీం, మధు, వినోద్,పెద్దగోని మధు, ఓ మధు, ముచ్చర్ల విజయ్ శీను, కారింగు,వెంకన్న, ఆకాష్, సందీప్, భాస్కర్, జానీ బాయ్, సతీష్, పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కాన్వాయ్ సడెన్ బ్రేక్

### కాన్వాయ్ వెనుక వస్తున్న నాయకుల వాహనాలు పాక్షికంగా ధ్వంసం



*గరిడేపల్లి,జనవరి 24(ప్రజా జ్యోతి ):*

మంత్రి ఉత్తమ్ కాన్వాయ్ సడెన్ బ్రేక్ తో కాన్వయ్ లోని ముఖ్య నాయకుల కార్లు స్వల్పంగా దెబ్బతిన్న సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండల కేంద్రంలో జరిగింది.పాలకీడు మండల పరిధిలోని జాన్ పహాడ్ గ్రామంలో జరిగే ఉర్సు కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆగి ఉండడంతో మంత్రి ఉత్తమ్ వారిని కలిసేందుకు ఆగడంతో కాన్వాయ్ లోని వాహనాలు డ్రైవర్ సడెన్ గా ఆపడంతో కాన్వాయ్ వెనుక వస్తున్న కాంగ్రెస్ నాయకుల వాహ నాలు 6 కార్లు ఒకదాని ఒకటి ఢీకొన్నాయి.3 వాహనాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయి.కాగా ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

### 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి ):*

అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ అన్నారు.శుక్రవారం నాడు వార్డులో జరిగిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ చదివిన జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.తాము దరఖాస్తు చేసు కున్నప్పటికీ పేర్లు లేకపోవడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు.దర ఖాస్తు చేసుకున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,జాబితాను వార్డు ప్రజ లకు అందుబాటులో వుంచాలని కౌన్సిలర్ సూచించారు.వార్డులో నెలకొన్న మంచినీటి సమస్య పై బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అంగిరేకుల నాగార్జున కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఇఇ దృష్టి కి తీసుకుని వెళ్లారు.నూత నంగా పైపులు వేసి మంచినీటి సమస్య పరిష్కారం చేస్తామని ఇఇ కిరణ్ ఈ సందర్భంగా తెలియజేశారు.దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడినారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ, ఇఇ కిరణ్,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగిరేకుల నాగార్జున,కాం గ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రుద్రంగి రవి,వార్డు అధికారి రోజా,బండపల్లి పాం డురంగ చారి,గుండా వాణి,పాలడుగు శ్రీదేవి,సట్టు శంకర్,సట్ల మహేష్, సట్ల మధు,కూసు పరమేశ్,సోమా,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మెషిన్లు పంపిణి

*భువనగిరి,జనవరి 24(ప్రజాజ్యోతి )*



రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ వారి,ఆధ్వ ర్యంలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ మరియు మైనింగ్ అండ్,ఇంట్రా లిమిటెడ్, సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా ఫకీర్ కొండల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మహిళల పురోగతికి,10, మం ది మహిళలకు ఉచిత కుట్టు మిషన్స్ అందించడం జరి గింది ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎండీ హనీఫ్ మెమన్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి గుమ్ముల మల్లేశం,కోశాధికారి క్లబ్,డైరెక్టర్స్, బద్దం శ్రీని వాస్ రెడ్డి ఎస్పీ ఉపేందర్ రావ్,లబ్ధి దారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికలు నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలి



### –ప్రజా జ్యోతి దినపత్రిక డైరీ నీ ఆవిష్కరించిన నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*హుజూర్ నగర్ జనవరి 24 (ప్రజా జ్యోతి )*

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికలు నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నందు ప్రజా జ్యోతి దినపత్రిక డైరీ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పత్రిక స్వేచ్ఛ లేదని, నేడు ప్రజా పాలనలో పత్రికలకు స్వేచ్ఛ స్వతంత్రం వచ్చిందని, ప్రజా జ్యోతి దినపత్రిక మంచి మంచి కథనాలతో ప్రజల మన్ననలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇందిరాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### ప్రభుత్వ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

### 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి ):*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న వివిధ సంక్షేమ పథకాల అర్హుల జాబితాను ఎంపిక చేసేందుకు గాను శుక్రవారం 48వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దర ఖాస్తులు చేసుకోవాలన్నారు.ప్రజా పాలనలో ఎవరు ఏ పథకానికి దరఖాస్తు చేసు కున్నారో వారి పేర్లను మాత్రమే వార్డు సభల్లో అధికారులు ప్రకటిస్తున్నారని తెలి పారు.అధికారులు చదివి వినిపించిన జాబితాలో పేర్లు లేని వారు ఏ సంక్షేమ పథకాలకు అర్హులవుతారో గుర్తించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.ప్ర జలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో రాపర్తి నాగ రాజు,బొమ్మిడి అశోక్,షేక్ మీరా,ఆర్పి మంత్రాల పద్మ,మున్సిపల్ అధికా రులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పనిచేయాలి

### –తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ డైరీ ఆవిష్కరించిననీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

*హుజుర్ నగర్, జనవరి 24 :(ప్రజా జ్యోతి )*



ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి, వారధిగా పనిచేయాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హుజునగర్ పట్టణంలోని మంత్రి ఉత్తమ క్యాంప్ కార్యాలయంలో టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ డైరీ ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికల కి ఎంతో గౌరవం ఉందని దాన్ని కాపాడు కోవాలన్నారు. దేశంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అతిపెద్ద సంస్థగా పని చేస్తుందని, ప్రజాస్వామ్య ని కాపాడేందుకు నిరంతరం కృషి చేయడం గర్వకా రణం అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన హామీలు కూడా అమలు చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లేందుకు పత్రికలు సహకరించా లన్నారు. . తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు అర్థం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచలేదన్నారు. గడచిన పదేళ్లలో బిఆర్ఎస్ తెలం గాణలోని అనేక సామాజిక వర్గాలను పెద్ద ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడు తుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు బసవోజు శ్రీనివాస చారి, షేక్ జానీ పాషా, నరేందర్, ఆర్ పి గౌడ్, ఇందిరాల రామకృష్ణ, కోమ రాజు అంజయ్య, దెనమ కొండ శేషం రాజు, పిల్లల మర్రి శ్రీనివాస్, దేవరం వెంక టరెడ్డి, ఇట్టిమల్ల రామకృష్ణ, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకే వార్డు సభలు

### 45వ వార్డు సభలో మున్సిపల్ ఈ ఈ కిరణ్

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి ):*



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే ప్రభుత్వం వార్డు సభలను ఏర్పాటు చేసిందని మున్సి పల్ ఈ ఈ కిరణ్ అన్నారు.ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే క్రమంలో 45వ వార్డులో ఏర్పాటుచేసిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మ భరోసా,ఇందిరమ్మ భరోసా పథకాలను అమలు చేసేందుకే ఈ వార్డు సభలను నిర్వహిస్తుందని అన్నారు.ప్రస్తుతం అధికా రులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను చదివి వినిపిస్తున్నారని అందులో పేర్లు రానివారు మరల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకుంటే అధికా రులు సర్వే నిర్వహించి నిష్పక్షపాతంగా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించేందుకు కృషి చేస్తారని తెలిపారు.అనరులకు పథకాలు అందిస్తే తాను ఊరుకోనని ఎవరు ఎలాంటి ఆందోళన చెంద వద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఉపేంద్ర చారి,వార్డు నాయకులు మున్సి పల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సైదన్నా.... సలాం...!
# మా జనాల్ని సల్లంగా చూడన్నా ...!!

## జానపహాడ్ ఉర్సు లో మంత్రి ఉత్తమ్ తో కల్సి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పూజలు





**మిర్యాలగూడ, జనవరి 24, ( ప్రజాజ్యోతి ):**

మతసామరస్యం పాటిస్తూ నీ దర్గా కొస్తున్నారు.... వారం వారం మొక్కులు చెల్లిస్తున్నారు... పిల్లాపాపలకు నీ పేరు పెట్టుకుంటున్నారు... నా ప్రజలను సల్లంగా చూడు సైదన్నా అం టూ.. వేడుకున్నాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) జాన పహాడ్ దర్గా ఉరుసు మహోత్సవం సందర్భంగా శుక్రవారం మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి ఉత్సవాలలో పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి ఊరేగింపుగా వచ్చిన గంధం జానపహాడ్ గ్రామానికి చేరుకోగా అక్కడినుండి మేళ తాళాలతో ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం దర్గాలో ముస్లిం పూజారులు చేసిన ప్రత్యేక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి మారుపేరుగా ఉన్న జాన్ పహాడ్ దర్గా కు రెండు తెలుగు రాష్ట్రా ల నుండి కాకుండా ఇతర రాష్ట్రా ల భక్తులు కూడా కుల మతాలకతీతం గా చేరుకొని ఉరుసు ఉత్సవంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి

### ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించని పక్షంలో ఫిబ్రవరి 20న విద్యుత్ సౌధ ముట్టడికి ఆర్టిజన్ల పిలుపు

### ఆర్టిజన్స్ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్

### జిల్లా కన్వీనర్ కొండ నకులుడు

### ఐదో రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఆర్టిజన్లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసిన

### సీఐటీయూ రాష్ట్ర నాయకులు వెంకట నారాయణ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి ):**

విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని లేని పక్షంలో ఫిబ్రవరి 20న హైదరాబాదులోని విద్యుత్ సౌధ ను ముట్టడిస్తామని ఆర్టిజన్స్ రాష్ట్ర జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్,జిల్లా కన్వీనర్ కొండ నకులుడు హెచ్చరించారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయం వద్ద టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఐదు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఆర్టీజన్ లకు శుక్రవారం సిఐటియు రాష్ట్ర నాయకులు వెంకట నారాయణ ఆర్టిజన్లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసి మాట్లాడారు.విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని అర్హతను బట్టి కన్వర్షన్ ను ఆర్టిజన్లకు అమలు చేయాలని ప్రభుత్వాన్నిబూ కోరారు.గత ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని గుర్తించిందని కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు,ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టిజన్ లను జూనియర్ లైన్ మెన్ లు గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు.అరకొర వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నామని కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడముందుకు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాదయాత్రలో ఆర్టిజన్ల సమస్యలను దృష్టికి తెచ్చామని నేటికి పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిజన్స్ జిల్లా చైర్మన్ మేడె మారయ్య,ఉపాధ్యక్షులు హరిదాస్యం సత్యబాబు,జిల్లా కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసి గుంపుల యాకయ్య,ఆర్టిజన్ ల జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి,జిల్లా వైస్ చైర్మన్ చినపంగి తిరపయ్య,జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దాసోజు రవీంద్ర చారి,సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్,కన్వీనర్ సంకేపల్లి దయాకర్ రెడ్డి,కో కన్వీనర్ దొమ్మాటి మురహరి, అడ్వైజర్ పల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి,హుజూర్ నగర్ డివిజన్ కన్వీనర్ పబ్బు మల్లయ్య, కో కన్వీనర్ శ్రీనివాస్,కో చైర్మన్ పగడాల విజయ్ ప్రకాష్,ఉపాధ్యక్షులు రామచంద్రు,గద్దల జగన్,నెమ్మికంటి గోపికృష్ణ,ముందుండి నగేష్,వీరభద్రం,వీరస్వామి,రామకృష్ణ,మహిళా నాయకులు నిమ్మనగోటి నాగమణి,జి దీప్తి,పి లక్ష్మమ్మ,జి శివలీల,ఎండీ సఫియా,ఈశ్వరమ్మ,శ్రీవిద్య, గురు లక్ష్మీ పాల్గొన్నారు

## అట్టహాసంగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం

### ★ ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేయడం శుభ సూచకం

### ★ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి

**గరిడేపల్లి,జనవరి 24(ప్రజా జ్యోతి ):**

గరిడేపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి ప్రారంభించారు.కార్యాలయ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని అలాంటి జర్నలిస్టులు తమ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.జర్నలిస్టులు సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు.ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు రాసే జర్నలిస్టులు వారికి ఒక కార్యాలయం ఉండడం అవసరమని దాని ద్వారా ప్రజలు కూడా తమ సమస్యలను తెలపడానికి వస్తారని అలాంటి కార్యాలయాన్ని ఈరోజు వర్కింగ్ జర్నలిస్ట్ లు ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడారు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి సంద్ర శివ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత,ఎంపీడీవో ఆర్ సరోజ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు, కెవికె ఇంచార్జి నరేష్,ఏఈ గన్న సాయి కృష్ణ,ఏపీవో సురేష్,మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ కటకం రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్,బిఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్,సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్,సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు,టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు కీసర నాగయ్య,లయిన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి,మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి,ఎంపీటీసీలు పరమేష్,సందీప్, చాందిమియా,గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్,మాజీ సర్పంచులు కీతారామారావు,బాదే నరసయ్య,త్రిపుర సుధాకర్ రెడ్డి, గుండు రామాంజి ,గంట సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడుకి ఆర్థిక సాయం అందజేసిన తోటి స్నేహితులు



**ఆత్మకూర్ ఎం జనవరి 24(ప్రజా జ్యోతి )**

నిరుపేద కుటుంబానికి చెందిన కొండ శ్రీకాంత్ ఈనెల 15వ తారీఖున ఆత్మకూరు నుండి హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో కూనూరు వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో శ్రీకాంత్ చనిపోవడం జరిగింది ఈ విషయంపై శుక్రవారం రోజున తోటి స్నేహితులు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం 15 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి అందజేశారు.. ఈ కార్యక్రమంలో స్నేహితులు మురళి రాజు మధు నరసింహ లింగస్వామి సురేష్ మనోజ్ రమేష్ సృజన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివి పాఠశాలలో బేటిబచావో,బేటి పడావో కార్యక్రమం



**నిడమనూరు,జనవరి 24(ప్రజాజ్యోతి ):**

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బేటిబచావో,బేటి పడావో కార్యక్రమంలో నిడమనూరు మండలకేంద్రంలోని కేజిబివి పాఠశాలలో శుక్రవారం అనుముల ప్రాజెక్ట్ పరిధిలోని ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదాబేగం ఆద్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన నిర్వహించినట్లు అన్నారు.ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదాబేగం మాట్లాడుతూ బేటి బచావో,బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలికల గురించి ప్రజల్లో పూర్తి చైతన్యం తీసుకువచ్చి వారికి అన్ని రంగాల్లో అవకాశాలను,హక్కులను కల్పించడం జాతీయ బాలికాదినోత్సవం ముఖ్యం ఉద్దేశమన్నారు.అదేవిధంగా మహిళా సాధికారత,పూర్వప్రాథమిక విద్య ఉద్దేశం ,పిల్లల సెక్స్ రేషియో గురించి అమ్మాయిల రక్త హీనత ,అమ్మాయిల చదువు ఆరోగ్యం, పౌష్ఠికాహారం ఫోక్స్ చట్టం గురించి బాల బాలికలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా బాలదశ గురించి, శరీరంలో జరిగే మార్పుల గురించి బేటి బచావో,బేటీపడావో క్రింద అమ్మాయిలు ఆత్మదైర్యంతో ఎదగాలి .ఆటంకాలను అదిగమించు ఉన్నతంగా ఆదర్శవంతంగా సమాజంలో మంచి నడవడికతో మెలిగాలని కిషోర బాలికలకు అవగాహన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, వహీదా,పద్మజ, పద్మావతి, కేజిబివి స్కూల్ ఎస్ జ్యోతి ,ఎస్ కే హసీనా, సుల్తానా, సంధ్యారాణి,బి.సైదమ్మ,,సుమలత,సుశీల,నాగలక్ష్మి, వి. అశ్విని,నాగలక్ష్మి,చంద్రకళ,సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు,పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

### కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్



**చివ్వెంల జనవరి 24(ప్రజా జ్యోతి ):**

మాజీ మంత్రి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో ప్రజలందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందజేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ని మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ,ఇండ్లతో పాటు ఇందిరమ్మ ఆత్మ భరోసాను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోని పక్షంలో ఈ వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నది అన్నారు.

# హాస్పటల్ కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



*యాదాద్రి భువనగిరి, జనవరి 24(ప్రజా జ్యోతి)*

గుండాల మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని వివరాలు అడిగారు, ప్రసావాల సంఖ్య పెంచాలన్నారు. ల్యాబ్ టెస్టుల కోసం టీ హబ్ కి పంపించడం జరుగుతుందని కలెక్టర్ కి తెలిపారు.యూ నాని డాక్టర్ తో మాట్లాడి, మందులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి డ్రోన్ పని తనాన్ని పరిశీలించారు. డ్రోన్ సహాయం తో టి. బి అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించి డ్రోన్ ద్వారా బీబీ నగర్ ఎయిమ్స్ పంపడం జరుగుతుందని తెలిపారు. శాంపిల్స్ ను త్వరగా ఆసుపత్రికి చేర్చడం ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్యం, మందులు అందజేయవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వైద్యాధికారి హైమావతి, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పిఆర్ టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన శ్రీపాల్ రెడ్డి

**క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న పి ఆర్ టి యు నాయకులు**



*ఆలేరు జనవరి 24 (ప్రజాజ్యోతి):*

2025 నూతన సంవత్సరం పురస్కరించుకొని పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్, డైరీ వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు, పండిట్, వ్యాయామ ఉపాధ్యాయుల అప్గ్రెడేషన్ సాధించడంలో పిఆర్టియు సంఘ పాత్ర గొప్పదని, త్వరలోనే పెండి బిల్లులు, పిఆర్సి, డి ఎ పైన ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని, పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పిఆర్టి సంఘాన్ని బలపరిచి ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, గడసంతల మధుసూదన్, మంద సోమరాజు, వేణుగోపాల్, బూషపాక రాములు, మా దాని జోసెఫ్, బూడిద శ్రీనివాస్, ఖాజా ఆలీ, కాంతారావు, సుదర్శన్, చామల శ్రీధర్, లక్ష్మణ్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పై సందేహాలు ఉంటే సంప్రదించండ

*నకిరేకల్, జనవరి 24 (ప్రజా జ్యోతి)*

ఈనెల 26 నుండి ప్రారంభించనున్న రైతు భరోసా పథకంపై సందేహాలు ఉంటే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి జానీమియా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే రైతుబంధు పథకం లబ్ధిదారులుగా ఉన్న రైతులు ఈ పథకానికి కొత్తగా దరఖాస్తు చేసుకొనవసరం లేదన్నారు. బ్యాంకు బ్యాంకు వివరాలను మార్చుకోవాలనుకుంటే తమ క్లస్టర్ వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు. 2025 జనవరి 1 తేదీ వరకు కొత్త పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులందరూ ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు.రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు తమ దరఖాస్తు ఫారం తో పాటు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాల ప్రతులను జతపరిచి వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే విస్తరణాధికాలను సంప్రదించాలన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య**

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





*యాదాద్రి భువనగిరి, జనవరి 24 (ప్రజా జ్యోతి)*

గుండాల మండలం లోని ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు లు, రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకాలు,ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యం తో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్దిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామన్నారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజాపాలనగ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డు కి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టు కుంటే వాటిని కూడా పరిశీలించిగుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ ని రంతరంగా జరుగుతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ , ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి వివిధ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. అర్హులైన వారికీ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసి, గుంట భూమి లేని నిరుపేద కుటుంబాలకు రెండు విడతలుగా మొదట విడతలో 6 వేల రూపాయలు, రెండో విడతల 6 వేల రూపాయలు, సంవత్సరానికి 12 వేలు ఈ పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుంది. లబ్ధిదారులకు రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూమి ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా అర్హులైన వారికి ఇల్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. సంక్షే మ పథకాలు అమలు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు.ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,జెడ్పి సీఈ వో శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల తహసీల్దార్, మండ ల ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ....ఇళ్ళు , కార్డులు

**సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ**

**ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు**






*హాలియా,జనవరి24(ప్రజా జ్యోతి)*

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హులందరికీ రేషన్ కార్డులు ఇళ్లు అందుతాయని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామ చంద్రారెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 4,8,12 వార్డులలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.పన్నెండవ వార్డు సభలో వారు పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. పేద ప్రజలు లబ్ధి పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సలహాదారులు యడవల్లి నరేందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, కాకునూరి నారాయణ గౌడ్,కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్,పిల్లి ఆంజనేయులు, తక్కెళ్ళపల్లి సైదులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్,పొదిల కృష్ణ,నెర్మటి వెంకట్ రెడ్డి,చల్ల మట్టారెడ్డి, మిట్టపల్లి వాసులు,గోపిశెట్టి సైదులు షేక్ అన్వరుద్దీన్,మున్సిపల్ వార్డు అధికారులు,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు నీలం పద్మ

**స్ట్రీట్ వండర్స్ కు కాంగ్రెస్ పార్టీ కరపత్రం అందజేస్తున్న నీలం పద్మ**





*ఆలేరు జనవరి 24 (ప్రజాజ్యోతి):*

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కోరుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ శుక్రవారం ఢిల్లీ లోని కల్కాజి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబ గెలుపు కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధులలో వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే పేదలకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారెంటీలను ఢిల్లీ ప్రజలకు వివరిస్తూ చేత గుర్తుకు ఓటేయాలని నియోజకవర్గంలోని గోపాల్పూర్ జి బ్లాకులో ప్రచారం నిర్వహించిన పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే రూ.500 కె వంట గ్యాస్ సిలిండర్, రూ.300 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత రేషన్ కిట్స్ ను అందజేస్తామని వాగ్దానం చేశారు. మహిళలకు జీవన్ యోజన రక్ష కింద రూ.2500, ఆరోగ్య భీమా ద్వారా రూ.25000, యువత కోసం యువ యువ యువజన ద్వారా ప్రతినెల అందజేస్తామని అన్నారు. ఈ ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, నేషనల్ జనరల్ సెక్రెటరీ జ్యోత్స్న, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కోఆర్డినేటర్ నీలం పద్మ, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగన్న గారి సుగుణ, నిర్మలారెడ్డి, అంజలి యాదవ్, నాయిని రజిత, సంతోష, దుబ్బ రూప, రఫీ ఆ బేగం, ఎస్.కె జాను, నిషా, ఒరిస్సా రానా, రాసు దత్త తదితరులున్నారు.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

### జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలి......

### అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### స్పెషల్ ఆఫీసర్ ఏఓ శ్రీనివాస్

*మఠంపల్లి జనవరి 24 ప్రజా జ్యోతి*

మఠంపల్లి మండలంలోని చెన్నాయి పాలెం, క్రింది తండ గ్రామపంచాయతీలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా ప్రజాపాలన గ్రామసభకు స్పెషల్ ఆఫీసర్ ఏఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం వారు గ్రామ సభలలో మాట్లాడుతు ఈనెల 26 తరవాత రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రారంభించ నున్నదని,ఎంపిక విధానములో ఎటువంటి రాజకీయలకు లొంగకుండా రాజకీయాలకు అతీతంగా,పారదర్శకంగా పథకాలకు లబ్ధిదారును ఎంపిక చేయనున్నామన్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు,నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి,వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ నాలు గు పథకాలకి అర్హులైన లబ్ధిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.



**రైతు భరోసా**

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుంద ని తెలిపారు. సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి అభ్యంతరాలు ఉంటే ధరఖాస్తు చేసుకోవాలని అట్టి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితాను జనవరి 26 నుండి విడుదల చేయటం జరుగుతుందని ఏవో శ్రీనివాస్ తెలిపారు..

**నూతన రేషన్ కార్డులు**

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి దరఖాస్తులు వచ్చాయని,కొత్త రేషన్ కార్డులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చాలని తదుపరి అర్హులైన లబ్ధిదారులను జనవరి 26 నుండి ఎంపిక చేయటం జరుగుతుందని,

**ఇందిరమ్మ ఇండ్లు**

ఇండ్లు లేని వారు ప్రజాపాలన గ్రామ సభ లో దరఖాస్తులు స్వీకరించటం జరిగిందని.ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు,రేకులు, పెంకుటిల్లులు,పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను దరఖాస్తులతో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను దరఖాస్తులతో మరో జాబితా తయారు చేయటం జరిగిందని ఇందిరమ్మ ఇల్లులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చాలని తదుపరి జనవరి 26 నుండి ఇల్లులేని అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయటం జరుగుతుందనీ తెలియజేశారు. ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోయినా, ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే స్థానిక 24 వ తేది అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రం హెల్ప్ డెస్క్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిం చేలా చూస్తామని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు నైపుణ్యంతో కూడిన విద్యను ఎంచుకోవాలి...!

### రామానుజాచార్యుల జ్ఞాపకార్థం టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్, స్టేషనరీ అందజేసిన జడ్పీ సిఇఓ ప్రేమ్ కరణ్



*మిర్యాలగూడ, జనవరి 24, (ప్రజాజ్యోతి):*

లక్ష్యసాధన కోసం విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్యను పఠించాలని జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం నందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ ముడుంబై రామానుజాచార్యుల వర్థంతి సందర్భంగా ఆయన సతీమణి లయన్ మంగతాయారు ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్, స్టేషనరీ ఐటమ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సిఇఓ మాట్లాడుతూ విద్యార్థులను లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, లక్ష్య సాధనకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని, నైపుణ్యాలతో కూడిన విద్య అనేక అవకాశాలను కల్పిస్తుందన్నారు.ఉన్నత ఆశయాలను సాధించాలని, తద్వారా సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు రాణించాలని కోరారు. ఇంకా అనేక విషయాలను వివరించి విద్యార్థులకు స్ఫూర్తిని కల్గించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోసపాటి గణేష్, లయన్ మామిళ్ళ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు కందిమళ్ళ వెంకట్రెడ్డి, యండి వజీద్అ లీ, బి.సక్కు, పి.నర్సరాజు, ఎ.జానయ్య, ప్రమీల, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు - అమరేందర్ రెడ్డి



*చిట్యాల జనవరి 24 ప్రజా జ్యోతి*

రాష్ట్రంలోని నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని దుబ్బాక అమరేందర్ రెడ్డి(ఎన్నారై) అన్నారు.చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఎంపీ ఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో కాంగ్రెస్ నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, పథకాలకు దరఖాస్తులు నిరంతరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,వడ్డేపల్లి శ్రీను,మిర్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం నూతన కార్యవర్గం ఎన్నిక

*మిర్యాలగూడ, జనవరి 24,( ప్రజాజ్యోతి ):*



పట్టణంలోని వినాయక నగర్ వరసిద్ధి వినాయక దేవాలయంలో శుక్రవారం మిర్యాలగూడ సాంకృతిక కళాకేంద్రం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ వి. జానకిరామశర్మ కళాకేంద్ర వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ళ రామచంద్రరావు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షుడి గా పరిమి రామావతారం, ఉపాధ్యక్షులుగా సిహెచ్ లక్ష్మయ్య,దుర్గి శ్రీనివాస్ శర్మ, పులి విజయ ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి శర్మ, సహాయ కార్యదర్శిలుగా వేణుగోపాల శర్మ,ప్రతాప్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుల్లాభట్ల వెంకటలక్ష్మీ నారాయణ శర్మ,ప్రచార కార్యదర్శి గా ఎం. ఉపేందర్, కోశాధికారి గా పయ్యావుల శ్రీనివాస రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ కళాకేంద్రం అభివృద్ధిలో నడుపుటకు కృషి చేస్తూ,యువ కళాకారులను తయారు చేస్తామన్నారు.తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడాకారులకు బహుమతులు అందజేసిన స్పోర్ట్స్ జిల్లా అధికారి ధనుంజనేయులు





*భువనగిరి, జనవరి 24, (ప్రజాజ్యోతి)*

భువనగిరి పట్టణం లోని ఇండోర్,స్టేడియంలో నెహ్రూ యువ కేంద్ర సౌజన్యంతో నవభారత్,యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్,క్రీడా పోటీలు కబడ్డీ,వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలను భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు.ప్రారంభించారు జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజనేయులు బహుమతుల ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరేఖ బాబురావు,నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, బస్తీ,దవాఖాన,డాక్టర్ పవన్ , డిఆర్ డిఓ,ఏపీడి రమణ , మైనారిటీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ డిఫెన్స్ అకాడమీ హాస్టల్ ఇన్చార్జులు విద్యార్థులు పాల్గొన్నారు.కబడ్డీ మొదటి బహుమతి మైనార్టీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు గెలుచుకు న్నారు.వాలీబాల్ మొదటి బహుమతి బీసీ హాస్టల్ విద్యార్థులు గెలుచుకున్నారు ద్వితీయ,స్థానంలో ఎస్టీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు నిలిచారు,అథ్లెటిక్స్,షాట్ పుట్ లో సాయిరాం మొదటి బహుమతి గెలుచుకున్నారని కరుణ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో నవభారత్ యూత్ సభ్యులు అగ్రి అవినాష్,మణిందర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఇది మంజూరీ జాబితా కాదు...

### పేర్లు రాని వాళ్ళు తిరిగి దరఖాస్తు చేసుకోండి

### గ్రామ సభలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

*మిర్యాలగూడ, జనవరి 24, ( ప్రజా జ్యోతి )*




గ్రామ సభలో ఉంచిన జాబితా మంజూరి జాబితా కాదని, లిస్టులో పేరు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. దరఖాస్తు చేసుకున్న పేర్లు సంబంధిత అధికారులు ప్రజలకు వినిపించి ఆ దరఖాస్తులలో అర్హులు, అనర్హులను గుర్తించామని ఎంపిడిఓ ఏం.శేషగిరిశర్మ తెలిపారు. ఇది మంజూరి జాబితా కాదన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయదలచుకున్నచో దరఖాస్తులు గ్రామసభలో ఇవ్వాలని సబ్ కలెక్టర్, సిఇఓ లు కోరారు.గ్రామసభకు రానివారు గ్రామపంచాయతీ కార్యదర్శికి గాని లేదా మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓకి గాని దరఖాస్తులు సమర్పించాలన్నరు. 4 పథకాలు అర్హులైన వారికి అందజేస్తామన్నారు. ఈ పథకాలు నిరంతరం కొనసాగుతాయని అర్హులందరూ పూర్తయినంత వరకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. శ్రీనివాస్ నగర్ గ్రామ పంచాయతీ జిల్లా,రాష్ట్ర స్థాయి పంచాయతీ అవార్డులు దక్కించుకున్నందుకు సబ్ కలెక్టర్, జడ్పి సీఈఓ గ్రామ ప్రజలను,పూర్వపు పాలకవర్గం సభ్యులను అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్, డిఎల్పీఓ రాఘవరావు, గ్రామ ప్రత్యేక అధికారి, నీటిపారుదల శాఖ డిఇఇ వెంకటరమణ, గ్రామ కార్యదర్శి భద్రయ్యలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై ప్రశ్నల వర్షం కురిపించిన ప్రజలు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

## ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగిన తుంగతుర్తి ప్రజలు



*తుంగతుర్తి, జనవరి 24 (ప్రజాజ్యోతి)*

సంక్షేమ జాబితాలో ప్రకటించిన పేర్లలో తమ పేరు లేవంటూ ఒకవైపు తమకు రుణమాఫీ రాలేదని ఇప్పుడు చేస్తారో చెప్పాలని మరోవైపు రైతు భరోసా ఎప్పుడిస్తారు చెప్పాలంటూ రైతులు ఎమ్మెల్యే సామేలుపై ప్రశ్నలు వర్షం కురిపిస్తుండడంతో గ్రామసభ రైతుల మరియు ప్రతిపక్ష నాయకుల అరుపులతో రచ్చరచ్చగా మారింది. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మందుల సామెల్ కు ఊహించని రీతిలో నిరసన సేగ తగిలింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో 8 గంటలకు గ్రామసభ ప్రారంభం కావాల్సి ఉండగా ఎమ్మెల్యే ఆలస్యంగా రావడంతో ఒంటిగంటకు సభ ప్రారంభమైంది. ఇంతలో సభలో సంక్షేమ పథకాల్లో ఉన్న పేర్లను చదివిన తర్వాతనే ఎమ్మెల్యే మాట్లాడాలంటూ నిలదీయగా గందరగోళ పరిస్థితి నెలకొంది. లిస్టులో తమ పేరు లేదంటూ అనర్హుల పేర్లు వచ్చాయని, కొందరు రుణమాఫీ రాలేదని మరికొందరు అరుపులు కేకలతో సభ రచ్చ రచ్చగా మారింది. సభకు గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల్లో తమకు రేషన్ కార్డు రాలేదని. ఇందిరమ్మ ఇల్లు కూడా రాలేదని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని వస్తే సభ అరుపులు ఎమ్మెల్యే డౌన్ డౌన్ నినాదాలు మధ్య కొనసాగుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రాలేదని అనర్హులకు రావడం ఏంటని సభలో అధికారులను నిలదీశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని ఈ విషయంలో ఎవరు ఆందోళనకు గురికావద్దని అధికారులు, ఎమ్మెల్యే చెబుతున్న సభ ముందుకు పెద్ద ఎత్తున దూసుకు వచ్చారు. అధికారులు పోలీసులు సర్ది చెబుతున్న ఎవరు వినిపించుకునే పరిస్థితి లేక సభ ప్రాంగణం గందరగోళంగా మారింది. ఇంతలో పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఎమ్మెల్యేను పోలీసుల పోలీసుల పహారా మధ్య అక్కడ నుండి తరలించారు. దీంతో సభ అర్ధాంతరంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేషు కుమార్, తహశీల్దార్ దయానంద్, మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ, సెక్రెటరీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ నాయకులు ఉప్పల రాంబాబు, పెద్దబోయిన అజయ్, గంగరాజు, వెంకటేశ్వర్లు, జలంధర్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ లే ఔట్లపై చర్యలు తీసుకోవాలి

### సీ డి ఎం ఏ కు ఫిర్యాదు చేసిన మున్సిపల్ మాజీ చైర్మన్ కొల్పుల కమలాకర్ కౌన్సిలర్ పంగరెక్క స్వామి



*భువనగిరి,జనవరి 24, (ప్రజాజ్యోతి)*

భువనగిరి పట్టణం లోని తీనం చెరువు వద్ద,ప్రజ్ఞ ప్రాపర్టీస్ మరియు,ప్రజ్ఞ సెంట్రల్ పార్క్,పేరుతో 117,87,213 216, 217, 218, 219, 222 తో పాటు భువనగిరి బాగాయత్,9,10,11,సర్వే నెంబర్ లలో అక్రమ లే ఔట్లు,మరియు అక్రమ,వెంచర్ లు చేసి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని, మున్సిపల్,సీ డి ఎం ఏ,కు మరియు డీటీసీపీ,కమిషనర్ కు ఫిర్యాదు చేసిన భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ కొల్పుల కమలాకర్,8వ వార్డు కౌన్సిలర్ పంగ రెక్కల స్వామి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు పక్కనే బఫర్,జోన్ లో ప్రజ్ఞ ప్రాపర్టీస్,పేరుతో ప్రభుత్వ అనుమతి లేకుండ,అక్రమ వెంచర్ లు చేస్తున్నారని వాటితో పాటు అక్రమ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని మున్సిపాలిటీ అదయానికి భారీ గండి పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. భువనగిరి పట్టణం లో ఇన్ని అక్రమ వెంచర్లు వెలుస్తున్న వాటిపై మున్సిపాలిటీ అధికారులు, ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ప్రభుత్వ అనుమతులు లేకుండ పేద ప్రజలుఅటువంటి అక్రమ వెంచర్ లలో ప్లాట్లు కొని మోసపోక ముందే వెంటనే,ప్రజ్ఞ ప్రాపర్టీస్ పూర్తిగా విచారణ జరిపి జిల్లా కలెక్టర్ మరియు,లోకల్ బాడీ అదనపు,కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్,చర్యలు తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలనీ వారు డిమాండ్ చేసారు.లేని యెడల న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.

## ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనబడుతుంది

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



*తుంగతుర్తి, జనవరి 24, (ప్రజా జ్యోతి);*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలలో రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనబడిందని మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల వల్ల ప్రజలకు ప్రయోజనం కలిగింది ఏమి లేదన్నారు. ప్రజాధనం వృధాచేసి ప్రచారం చేసుకోవడం తప్ప ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారంటీల గురించి ప్రజలు నిలదీస్తున్న పరిస్థితినుండి ప్రజల ఆలోచనను మల్లించి మభ్యపెట్టి పబ్బం గడుపుకోవడానికే ఈ గ్రామసభలు నిర్వహించారని అన్నారు. అన్ని గ్రామసభలల్లో ప్రజలు ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను స్పష్టంగా సభలల్లో వెలిబుచ్చారని,ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారని అన్నారు. స్థానిక సంస్థలఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తధ్యమని అన్నారు.. ఏ ఒక్క గ్రామసభలో కూడా ఎన్ని ఇండ్లుఇస్తారని, రేషన్ కార్డులు ఎవరికీ ఇస్తారని కాని అధికారులు చెప్పకపోవడం శోచనీయ మన్నారు. అధికారులు ప్రజలకు సమాధానం చెప్పలేక తూ..తూ. మంత్రంగ గ్రామాలకు హాజరై వెళ్లిపోయారని అన్నారు.పోలీసులను ఉపయోగించుకొని సభలు నడిపే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు గుండగానీ రాములు గౌడ్, మండల నాయకులు తునికి సాయిలు, మాజీ ఎంపిటిసి అంగోతు నరేష్, మాజీ సర్పంచ్ విరోజీ,సుధాకర్,గోపగాని వెంకన్న, బొజ్జ సాయికిరణ్,లతిబ్ తదితరులు పాల్గొన్నారు.

## బుర్రకథ నాటక ప్రదర్శన



*చింతలపాలెం జనవరి 24 (ప్రజాజ్యోతి):*

చింతలపాలెం మండల కేంద్రంలో లక్ష్మి తిరుపతమ్మ స్వాముల ఆధ్వర్యంలో లక్ష్మి తిరుపతమ్మ బుర్రకథ నాటక ప్రదర్శన గురువారం రాత్రి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై అంతిరెడ్డి హాజరై బుర్ర కథ నాటక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచిన కళల్లో బుర్రకథ ది ప్రత్యేక స్థానమని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ గంగ లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు చిత్తలూరి వీరబాబు, చింత్రియాల రవి, బత్తిని కాశయ్య, మారెప్పలి నాగేశ్వరరావు, మాలావత్ మల్లన్న, భూక్య దేవల తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం



*నార్కట్ పల్లి జనవరి 24( ప్రజాజ్యోతి )*

నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి మూడు నుండి 9 వరకు జరగబోవు వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక, పోస్టర్లను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, నల్ల వెంకన్న, గడుసు శశిధర్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్, ఐత రాజు యాదయ్య, నేతగాని కృష్ణయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, పాల్గొన్నారు.

## సర్వే చేసిన తర్వాతనే సంక్షేమ పథకాల అర్హుల జాబితా సిద్ధమైంది

### మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్

### విడతల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### 44 వ వార్డు కౌన్సిలర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24 (ప్రజాజ్యోతి):*



సూర్యాపేట మున్సిపాలిటీ స్థానిక 44 వ వార్డులో జరిగిన వార్డు సభకు విచ్చేసిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుచూ రేషన్ కార్డుల,ఇందిరమ్మ ఇండ్ల కు ప్రజా పాలనా ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అర్హుల జాబితా లో పేరు లేని వారు ఈసభ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని,రేషన్ కార్డు ఉన్నవారు కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు,సర్వే చేసిన తర్వాతనే అర్హుల జాబితా సిద్ధమైందని అన్నారు,స్థానిక కౌన్సిలర్ & మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ ప్రజా పాలనా లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, విడతల వారీగా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని అన్నారు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వార్డు సభను విజయవంతం చేసినందుకు కౌన్సిలర్ శ్రీనివాస్ ప్రజలకు కృతజఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు సారగాండ్ల శ్రీనివాస్,బూర సతీష్,వార్డు ఆఫీసర్ కృష్ణ, జవాన్ శ్రీనివాస్,వార్డు సభ్యులు ఇస్రార్ అహ్మద్, మన్సూర్, జ్యోతి, సరిత, శ్రీధర్, మధుకర్ రెడ్డి, రిజ్వాన్, సాయి, సోహైల్ మరియు ఆర్పిలు పద్మ, శ్యామల, లక్ష్మి ,జరిన మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇండ్లను వెంటనే ఇవ్వాలి

### – తెరాస జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య




*నార్కట్ పల్లి జనవరి 24( ప్రజాజ్యోతి )*

ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విధంగా ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఒక్కరికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందజేయాలని, అదేవిధంగా రైతు భరోసా ఎకరాకు సంవత్సరానికి పదిహేను వేల రూపాయలు అందజేయాలని ఆయన కోరారు. గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులను చెత్త బుట్టలు వేయకుండా ప్రజలకు ఇచ్చిన దరఖాస్తులు భద్రపరచాలని శుక్రవారం పత్రికా సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు.

# నాంపల్లి, చండూరు మండల కేంద్రాలలో ఆధునిక బస్టాండ్ల నిర్మాణం చేపట్టాలి

**మరో 10 కొత్త బస్సు రూట్లకు ప్రతిపాదనలు పంపండి**

**నాంపల్లి చండూరు మునుగోడు నార్కెట్పల్లి రూటుకి బస్సును నడపాలి**

**నల్గొండ మాల్ హైదరాబాద్, నల్గొండ మునుగోడు చౌటుప్పల్ హైదరాబాద్ లకు ఎక్స్ ప్రెస్ సర్వీసులు నడపాలి**

**గత ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను పట్టించుకోలేదు**

**ప్రజా రవాణా వ్యవస్థను పటిష్ట పరచాలి**

**ఆర్టీసీ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



*నాంపల్లి, జనవరి,24 (ప్రజా జ్యోతి):*

గత ప్రభుత్వంలో ప్రజా రవాణా వ్యవస్థ పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని.. ప్రజా రవాణా వ్యవస్థను పటిష్ట పరచాలని మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే ఆరు కొత్త బస్సులను తీసుకొచ్చామని... ఇంకా మరి కొన్ని రోడ్లలో బస్సులు నడపాలని సూచించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే విధంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంతో పాటు, చండూరు, నాంపల్లి మండల కేంద్రాలలో ఆధునిక బస్ స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని వాటికి సంబంధించిన నివేదికను తయారు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు... మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులు కళకళలాడుతున్నాయని, నియోజకవర్గంలో 2 ఎక్స్ప్రెస్ రూట్లను నడపాలని తెలిపారు. నల్గొండ నుండి మునుగోడు,నారాయణపురం, చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ కు, నల్గొండ నుండి కనగల్, చండూరు, మర్రిగూడెం మాల్ మీదుగా హైదరాబాద్ వరకు ఎక్స్ ప్రెస్ సర్వీసులు నడపాలన్నారు... పాత రోడ్ల ను పునరుద్ధరించాలని దాంట్లో భాగంగా నాంపల్లి, చండూరు, మునుగోడు, నార్కెట్పల్లి వరకు బస్సులను నడపాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా రెండు ఎక్స్ప్రెస్ రూట్లు, నాంపల్లి నుండి నార్కట్పల్లి రూట్ లలో త్వరలోనే బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో నల్గొండ ఆర్టీసీ రీజియన్ ఆర్ఎం కే జాన్ రెడ్డి, నల్గొండ డిపో మేనేజర్ శ్రీనాథ్, ఆర్టీసీ డిప్యూటీ అంజయ్యలు పాల్గొన్నారు.

## పట్టణాల్లో,గ్రామాల్లో చదివే జాబితా తుది జాబితా కాదు

**అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీదరఖాస్తు చేయండి**

**మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సూర్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి):*

పట్టణ,గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని జనవరి 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ అందోళన చెందాల్సిన పని లేదని జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు.లేకపోతే రానట్లు కాదని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆయా పట్టణం,గ్రామాల్లో జరుగుతున్న సభలను ఉద్దేశించి దామోదర్ రెడ్డి మాట్లాడారు.పేదవాళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ దరఖాస్తు ఫారం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు.సూర్యాపేట నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర అంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్ళీ పట్టణ,గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఇది



నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు.పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు.ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు.

## గ్రామ సభలో అధికార దర్పం ప్రజలకు అవమానం

**కనీస ఏర్పాట్లు కరువు , మూడు గంటల పాటు నిలబడి ఉన్న జనం**

*మునగాల, జనవరి 24 (ప్రజా జ్యోతి, ):-*

ప్రజల బలహీనతలు కొందరి అధికారులకు బలంగా మారి తమ దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. గ్రామ సభలో కనీస ఏర్పాట్లు చేయకపోవడంతో సుమారు మూడు గంటల పాటు జనం నిలిచి ఉన్న సంఘటన మండల కేంద్రమైన మునగాలలో శుక్రవారం చోటు చేసుకుంది. ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు తమకు అందుతాయి అన్న ఆశతో గ్రామసభలకు వచ్చిన ప్రజలను కొంత మంది అధికారుల తీరు జనాన్ని అవమానపరిచే విధంగా ఉందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సంక్షేమ పథకాలపై గ్రామ సభల్లో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు తమ తీరు ఇంతే అన్న చందంగా వ్యవహరించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారికి ఇది ఇంతే ఉంటే ఉండండి లేకపోతే పొండి అంటూ హుకుం జారి చేసే స్థాయికి అధికారులు చేరారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మునగాలలో జరిగిన గ్రామసభలో వచ్చిన అధికారులకు కుర్చీలు టేబుళ్లు ఏర్పాటు చేశారు. కానీ వచ్చిన ప్రజలకు కనీసం కూర్చునేందుకు కుర్చీలు కూడా వేయలేదు. దీంతో పలువురు వృద్ధులు వికలాంగులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన సామాజిక కార్యకర్త గంధం సైదులు అధికారులను నిలదీయడంతో అడిగిన దానికి సమాధానం చెప్పకుండా పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని కూర్చో అంటూ గద్దాయించినట్లుగా సదరు అధికారి ప్రవర్తించడంతో అక్కడ ఉన్న ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలలో అధికారుల నిర్లక్ష్య వైఖరి తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందకుండా పోయే పరిస్థితి నెలకొందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామసభల ద్వారా ప్రజలకు పూర్తి వివరాలు అందజేయాల్సిన బాధ్యత ఉన్న అధికారులే రాజకీయ పార్టీకి చెందిన నాయకుల్లా ప్రవర్తించడం అక్కడ ఉన్న వారిని విస్మయానికి గురిచేసింది. దీంతో అర్హులైన మా దరఖాస్తులు ఏ మేరకు ఆమోదానికి గురవుతాయోనని ఆందోళన చెందుతున్నారు. సభను బాధ్యతగా ముందుండి నిర్వహించాల్సిన మండల అభివృద్ధి అధికారి కేవలం సాదాసీదాగా లబ్ధిదారుల పేర్లు చదివి సమావేశాన్ని ముగించి చేతులు దులుపుకోవడం ఏమిటని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండల కేంద్రంలోని అర్హుల జాబితా ను రాజకీయాలకతీతంగా చూడాలని లబ్ధిదారులు ప్రజలు కోరుతున్నారు.



## మున్సిపల్ సాధారణ సమావేశం

**పలు అభివృద్ధి పనులకు సభ్యుల ఆమోదం**

**శివాలయాన్ని ఎండోమెంట్ ఆధీనంలోకి తీసుకోవాలని కౌన్సిల్ ఆమోదం**




*హాలియా,జనవరి24(ప్రజా జ్యోతి )*

హాలియా మున్సిపాలిటీ సాధారణ సమావేశం శుక్రవారం హాలియా మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్ష నిర్వహించి సాధారణ బడ్జెట్ కు కావాల్సిన నిధుల సమీకరణ పై చర్చించారు. వీటితోపాటు శానిటేషన్, పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,మున్సిపల్ సిబ్బందికి పెంచాల్సిన వేతనాలపై చర్చించారు.అనంతరం హాలియా పట్టణంలో ఉన్న శివాలయాన్ని ఎండోమెంట్ శాఖ స్వాధీనం చేసుకోవాలని కోరుతూ కౌన్సిల్ తీర్మానించింది.దాతల సహకారంతో నిర్మించిన ఆలయాన్ని ప్రైవేట్ వ్యక్తులు నిర్వహించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే దేవదాయ శాఖ అధికారులు సమీక్ష నిర్వహించి స్వాధీనపరచుకోవాలని ఆమోదించారు.సమావేశంలో కమిషనర్ రామదుర్గారెడ్డి వైస్ చైర్ పర్సన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, నల్లగొండ సుధాకర్,వెంపటి పార్వతమ్మ శంకరయ్య,,నల్లబోతు వెంకటయ్య, వర్ర వెంకట్ రెడ్డి,చింతల దీప్తి,గౌని సుధారాణి రాజా రమేష్,దేపావత్ ప్రసాద్ నాయక్,అన్నేపాక శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**బాలికలను ఉద్దేశించి మాట్లాడుతున్న న్యాయవాది జూకంటి రవీందర్**

**సమావేశానికి హాజరైన బాలికలు**




*ఆలేరు, జనవరి 24 (ప్రజాజ్యోతి ):*

జనవరి 24 జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా నెహ్రూ యువ కేంద్రం, ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులతోబాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూకంటి రవీందర్ మాట్లాడుతూ బాలికలు చక్కగా క్రమశిక్షణతో చదువు కొనసాగించాలని, పురుషులతో సమానంగా యువతులు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ, రక్షణ రంగంలో కూడా మహిళలు తమ ప్రతిభ పాడవలతో దేశ సేవ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య, కౌన్సిలర్ సమంతా రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు పేరపు రాములు, పరిగే రాములు, సీనియర్ లెక్చరర్ వై రవీందర్, వి అంతయ్య, పరశురాములు, రాము, జితేందర్ రెడ్డి, అబ్బాస్, శ్రీశైలం తదితరులున్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

*నార్కట్ పల్లి జనవరి 24( ప్రజా జ్యోతి ):*

దావోత్ పర్యటన .వభాగంగా తెలంగాణ రాష్ట్రానికి1,78,950 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి నార్కట్ పల్లి మండలంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మేడి రమేష్, మనోజ్, చింత రఘు, దేశపాక నవీన్, చింత భరత్, చిన్నపాక చందు, ఏనుగు తల శివ, చందు, సంఘపాక మత్స్యగిరి, మెరుగు శంకర్ పాల్గొన్నారు.



## పానగల్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

### మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

### 2వ వార్డ్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

నల్లగొండ పట్టణంలోని చారిత్రాత్మక ప్రాంతమైన పానగల్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పానగల్ లోని 2వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్యతో కలిసి ఎస్సీ కాలనీ స్మశాన గదుల నిర్మాణ పనులకు, మైనార్టీ స్మశాన వాటిక నుంచి డ్రైనేజీ నీళ్లు తొలగించు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పానగల్ లో ప్రతి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. కాలనీలలో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులన్నింటిని పూర్తి చేయించి పానగల్ ప్రాంతాన్ని మరింత శాసశ్యామలం చేస్తానని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో పట్టణంలోని 16 వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. పానగల్ లోని కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు బొజ్జ శంకర్, గణేష్,ఇబ్రహీం,గడిగే హిమబిందు శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, తక్కెళ్ళ జంగయ్య, బుర్రి కృష్ణ శేఖర్, కొప్పు సత్తయ్య, గుండగోని యాదయ్య,అశోక్, అలెక్స్, హర్ష,జానీ,సురేష్, వసీం, మజీద్,తహేర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

### 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి):*

అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ అన్నారు. శుక్రవారం నాడు వార్డులో జరిగిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ చదివిన జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. తాము దరఖాస్తు చేసుకున్నప్పటికీ పేర్లు లేకపోవడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, జాబితాను వార్డు ప్రజలకు అందుబాటులో వుంచాలని కౌన్సిలర్ సూచించారు.వార్డులో నెల కొన్న మంచినీటి సమస్య పై బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అంగిరేకుల నాగార్జున కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఇఇ దృష్టి కి తీసుకుని వెళ్లారు.నూతనంగా పైపులు వేసి మంచినీటి సమస్య పరిష్కారం చేస్తామని ఇఇ కిరణ్ ఈ సందర్భంగా తెలియజేశారు.దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడినారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ, ఇఇ కిరణ్, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగిరేకుల నాగార్జున,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రుద్రంగి రవి, వార్డు అధికారి రోజా, బండపల్లి పాండురంగ చారి,గుండా వాణి, పాలడుగు శ్రీదేవి, సట్టు శంకర్, సట్ల మహేష్,సట్ల మధు, కూసు పరమేశ్,సోమా, ప్రవీణ్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు - ఎంపీ చామల






### -- ఎలిమినేడు గ్రామసభలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యే

*చిట్యాల జనవరి 24 ప్రజాజ్యోతి*

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పథకాలలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపికలో అధికారులు నిష్పక్షపాతగా వ్యవహరించాలని సూచించారు. వెలిమినేడు గ్రామం మండల ఏర్పాటు కోసం తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రేషన్ కార్డులు,ఇండ్లు తదితర పథకాల కోసం గతంలో మీ-సేవ ,ప్రజా పాలన, కుల గణన సందర్భంగా, అలాగే ప్రస్తుతం గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని, వీటన్నింటిని పరిశీలనలోకి తీసుకుని పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి మాత్రమే ఆయా పథకాలను అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద రైతుకు సహాయం చేసేందుకు ,వ్యవసాయ కూలీలకు ఒక్కో విడత 6000 చొప్పున 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామంలో ఉన్నటువంటి నీటి సమస్య, వెల్లంకి సిరిపురం రోడ్డు మరమ్మత్తులను త్వరలోనే పూర్తి చేస్తానని, ఎలిమినేడు గ్రామాన్ని మం డల కేంద్రంగా మార్చడానికి సంబంధిత మంత్రి వద్ద ప్రతిపాదనలు పెట్టామని కచ్చితంగా మండల కేంద్రంగా చేసి తీరుతారని తెలిపారు.ఎమ్మార్వో జీ కృష్ణనాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, వ్యవసాయ శాఖ ఏడి హరిత, సీఐ కైగూరి నాగరాజు,గ్రామ ప్రత్యేకాధికారి డా. అమరేందర్, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘు మారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ పిశాటి భీష్మా రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, నాయకులు చిర్రగోని శ్రీశైలం, కాటం సత్తయ్య, గోలి గణేష్, దేశ బోయిన మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్,గోలీ నరేష్,బైకాని శ్రీను, మాజీ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, ఎంపిటిసి అరూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### తహసిలార్ శేషగిరిరావు

*అడ్డగూడూర్ జనవరి 24 (ప్రజా జ్యోతి)*



అడ్డగూడూర్ మండలం జానకిపురం గ్రామంలో నిర్వహించినటువంటి ప్రజాపాలన గ్రామసభను తహసిల్దార్ శేషగిరిరావు అధ్యక్షతన జరిగింది ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఏర్పాటు చేసేటువంటి సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఇదేవిధంగా రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందరికీ రేషన్ కార్డులు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని ఇట్టి విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని ఆయన తెలియజేశారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని దరఖాస్తు ఇప్పటివరకు చేసుకుని వారు మరియు దరఖాస్తులు చేసుకున్న లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు ఇట్టి గ్రామసభలో తహసిల్దార్ శేషగిరిరావుతో పాటుగా గ్రామ సెక్రెటరీ నరేష్ అగ్రికల్చర్ ఏఈఓ అక్షర జానకిపురం ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఇన్చార్జి రెవిన్యూ సిబ్బంది మాధవి గ్రామ సిబ్బంది మరియు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో యువకుడు మృతి

### యువకుడి పార్థివ దేహానికి నివాళులు..

*మోతె జనవరి 24 ( ప్రజా జ్యోతి ):*



మండల పరిధి లోని నేరెడవాయి గ్రామ నికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధరమళ్ళ వెంకన్న(కండక్టర్) కుమారుడు మధు బాబు (33) శుక్రవారం తెల్లవారుజామున గుండె పోటు తో మరణించడంతో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సీనియర్ న్యాయవాది ప్రదీప్ కుమార్ అనంతరం వారు మాట్లా డుతూ.. భవిష్యత్తు కలిగిన యువకుడు మరణించడం చాలా బాధాకరమని వారి తల్లిదండ్రులకి తీరని లోటని మనో ధైర్యాన్ని కల్పించారు...ఈ కార్యక్రమంలో రాఘవపురం మాజీ ఎంపిటిసి మద్ది మధుసూదన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## వృధా అవుతున్న ఎస్ ఆర్ ఎస్ పి సాగునీరు

### నిద్రావస్థలో ఇరిగేషన్ అధికారులు

### దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

*నాగారం జనవరి 24 ప్రజాజ్యోతి*



రైతు సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తూ వ్యవసాయ సాగు కోసం ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగు నీటిని అందజేస్తుంది. రైతుల వ్యవసాయ సాగు కు ఉపయోగపడవలసిన సాగునీరు మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామం లో 365 బి ప్రధాన జాతీయ రహదారి వెంట వృధాగా పోతున్నాయి. ఎస్సారెస్పీ కాల్వకు నీళ్లు వదిలింది మొదలుకొని పూర్తి అయ్యేంతవరకు సాగునీరు వృధాగానే వెళ్ళిపోతున్నాయని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం తో సాగు నీరు ఎస్ ఆర్ ఎస్ పి పిల్ల కాలువల లోకి వెళ్లకుండా రోడ్ల వెంట వృధాగా వెళ్తున్నాయి అని ఆరోపిస్తున్నారు.గతం లో పిల్ల కాలువల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నిధులు మాయం చేసి కాలువలను అసంపూర్తిగా వదిలి వేశారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సాగు నీరు వృధా అవుతున్న ఇరిగేషన్ అధికారులు మాత్రం నిద్రావస్థలో ఉన్నారు అని హెద్దేవ చేస్తున్నారు.సాగు వృధా అవుతుండడం తో రైతులు దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాగునీటి వృధాని అరికట్టకపోతే ధర్నాలు రాస్తా రోకోలు చేస్తామని మండల రైతులు హెచ్చరించారు.

**గుంటకండ్ల ముకుంద రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్**

ప్రధాన రహదారి వెంట సాగునీరు వృధాగా వెళుతున్న విషయం తెలియజేసేందుకు పలుమార్లు ఇరిగేషన్ శాఖ డీఈకి ఫోన్ చేసిన స్పందించడం లేదని అన్నారు. అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి

## లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ట్రెజరీ రీజనల్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు

*తుంగతుర్తి,జనవరి 24, (ప్రజా జ్యోతి);*



విద్యార్థులు చదువుతోపాటు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని లైన్స్ క్లబ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ట్రెజరరీ రీజనల్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని వెంపటి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్టును లైన్స్ క్లబ్ నెంబర్ లక్ష్మారెడ్డి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రాజిరెడ్డి తో కలిసి శుక్రవారం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు చదువుల్లో రాణించడంతోపాటు తల్లిదండ్రుల కలలు నెరవేర్చడానికి పట్టుదలతో క్రమశిక్షణతో అనుకున్నది సాధించాలని అన్నారు. విద్యార్థులు చదువుల్లో సక్సెస్ కావాలంటే ఆలోచనలు మంచిగా ఉండాలని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు యోగా, వాకింగ్,సూర్య నమస్కారం చేసుకొని ఫిట్నెస్ గా ఉంటే చక్కని పౌష్టికాహారం కూడా తీసుకొని దృఢంగా ఉంటే మన ఆలోచనలు స్థిరంగా ఉంటాయని అన్నారు. అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కనండి దాని సహకారం చేసుకోండి అన్నారని అందుకే ప్రతి విద్యార్థి కలలుకని పట్టుదలతో సక్సెస్ కావాలి అని అన్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ లీడర్షిప్ స్కిల్స్ ఉండాలని ఎప్పటికప్పుడు జనరల్ నాలెడ్జ్ కూడా పెంచుకోవాలని మంచి బుక్స్ చదవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ లాంగ్వేజ్ వచ్చినప్పుడే ఈ సమాజంలో కాంపిటీషన్ లో తట్టుకోగలరని ఆయన సూచించారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటుగా శారీరక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని యువత ముఖ్యంగా చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య,సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, ఎనగందుల మల్లేష్ నేత, ఉపాధ్యాయులు సురేందర్ రావు , సుచిత్ర, గోపయ్య, ప్రేమయ్య, బాలయ్య, వెంకటేశ్వర రావు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

## సూర్యాపేట డి ఎస్ పి జి.రవి

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి ):*



జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సూర్యాపేట డిఎస్పి జి రవి అన్నారు.శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక సీతారాంపురంలో గల ఎంఏఎం పాఠశాలలో 9వ తరగతి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 100 మందికి ఉచితంగా ప్యాడ్లు,పెన్నులు,పెన్సిళ్లు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఎలాంటి వేతనాలు లేనప్పటికీ ప్రభుత్వ ప్రజాసేవ ఉచితంగా చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి ఆదర్శంగా నిలబడతారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు ప్యాడులు పెన్నులు పంపిణీ చేసిన అసోసియేషన్ కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.తాము చదువుకున్న కాలంలో ఎంతో పేద స్థితిలో ఉండి కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చామని ప్రస్తుతం ఇంత మంచి సౌకర్యాలతో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని ఆయన తెలిపారు.అనంతరం టీఎస్ జే ఏ నాయకులు డి.ఎస్.పి కి బొకేతో ఆహ్వానించి శాలువాతో సన్మానించారు.అనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమానికి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు.అందులో భాగంగానే పేద విద్యార్థులకు 100 మందికి ఉచితంగా ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డిఎస్పి రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసమే తమ అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అదేవిధంగా అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగంపల్లి నాగబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఉద్దీన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రవి సూర్యాపేట నియోజకవర్గ నాయకులు దేశ గాని వెంకట్ గౌడ్ తాప్సి అనిల్ పడి శాల నాగయ్య యాతాకుల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

## ఎంపీడీవో రామచంద్రరావు

*కోదాడ టౌన్ ,జనవరి24 (ప్రజా జ్యోతి ):*



అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి అని ఎంపీడీవో రామచంద్రరావు అన్నారు. శుక్రవారం కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం, రెడ్లకుంట, బిక్యాతండా గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. రెడ్లకుంట గ్రామంలో ఎంపీడీవో రామచంద్రరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో వచ్చిన సంక్షేమ పథకాల కు సంబంధించిన పేర్లను చదివి గ్రామస్తులకు వినిపించారు. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. నల్లబండగూడెం గ్రామం లో గ్రామసభ ఆలస్యంగా ప్రారంభమైన ప్రశాంతంగా నిర్వహించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అంతే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు. మండల పరిధిలోని బిక్యాతండా గ్రామంలో ఎంపీఓ పాండురంగన్న ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. గతంలో సంక్షేమ పథకాలకు అప్లై చేసుకున్న వారి పేర్లు ను అధికారులు చదివి గ్రామస్తులకు వినిపించారు. దీంతో తమ పేర్లు ఎందుకు చేర్చలేదని కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులకు అధికారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంతటికి వినకపోవడంతో ఎంపిఓ పాండురంగన్న అసహనం వ్యక్తం చేశారు. గ్రామస్తులు వ్యక్తిగత దూషణలు చేయడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రామలక్ష్మి పురం గ్రామసభలో గొడవ జరగడంతో అక్కడకు పోలీస్ సిబ్బంది వెళ్లడంతో బిక్యాతండా గ్రామంలో గ్రామసభ వద్ద పోలీస్ సిబ్బంది లేకపోవడంతో అధికారులకు రక్షణ కరువైంది దీంతో కొంతమంది వ్యక్తులు అధికారులపై రెచ్చిపోయారు. ఏది ఏమైనా గానీ అధికారులు సంక్షేమ పథకాలను అర్హులకు మాత్రమే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఉపేందర్, అరుణ, నాగలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభలు విజయవంతంగా పూర్తి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

*సూర్యాపేట కలెక్టరేట్,జనవరి 24(ప్రజాజ్యోతి ):*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భ రోసా, ఇ ందిర మ్మ ఆత్మీయ భరోసా ప్రజా పాలన గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించామని ,స్కీమ్స్ అర్హులైన చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామసభలలో దరఖాస్తులు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లాలో బుధవారం గ్రామ,వార్డ్ సభలు నిర్వహించగ మొత్తం 475 గ్రామ పంచాయితీలు ఉండగా 86 గ్రామ సభలు,05 మున్సిపాలిటీ పరిదిలోని 141 వార్డులలో 34 వార్డ్ సభలను అధికారులు నిర్వహించారు.గ్రామ సభలలో 807 మంది రైతు భరోసా కొరకు,5457 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు,5525 మంది కొత్త రేషన్ కార్డుల కొరకు,6730 మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నారు.మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన 34వార్డ్ సభలలో 06 మంది మంది రైతు భరోసా కొరకు,41గురు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు,1489మంది కొత్త రేషన్ కార్డుల కొరకు,2030మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 813 మంది రైతు భరోసా కొరకు,5498 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు,7015 మంది కొత్త రేషన్ కార్డుల కొరకు,8760మంది ఇందిరమ్మ ఇండ్ల కొరకు ధరఖాస్తూ చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.

# ఓవర్ లోడింగ్ పై వాహన




# చోదుకులకు అవగాహన కార్యక్రమం

## సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి ):*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనాడు జంక్షన్ వద్ద వాహన చోదుకులకు ఓవర్ లోడింగ్ పై ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై సాయిరాం మాట్లాడుతూ హైవేలపై తిరిగే వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళితే కఠిన చర్యలు తప్పమన్నారు.హైవేలపై ఓవర్ లోడింగ్ తో వెళ్తే వాహనాలను సీజ్ చేస్తామన్నారు.సీటింగ్ కెపాసిటీకి మించి ప్రయాణించి ప్రమాదాల బారిన పడకుండా,ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలని కోరారు.

# సావిత్రమ్మ భౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళులు

*చిట్యాల జనవరి 24 ప్రజా జ్యోతి*




చిట్యాల పట్టణానికి చెందిన వనపర్తి సావిత్రమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం సావిత్రమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న మల్లయ్య, కో ఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి, నాయకులు ఎద్దుల పురి కృష్ణ, ఏర్పుల పరమేష్, వనమా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# మైనారిటీ ల పై చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్

### మైనారిటీ వార్డులో ప్రజాపాలన సభకు రాని ప్రభుత్వ అధికారులు




**భువనగిరి,జనవరి 24(ప్రజాజ్యోతి )**

భువనగిరి,పట్టణ మున్సిపల్ పరిధిలో ని,30వ వార్డు పహాడి నగర్ లో శుక్రవారం ప్రజాపాలన,కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజాపాలన లో భాగంగా మైనారిటీ వార్డుకు ఒక్క ప్రభుత్వ అధికారి కూడ రాకపోవడం మైనారిటీ లను పూర్తిగా విస్మరించినట్లేనని, బి,ఆర్,ఎస్ పార్టీ భువనగిరి పట్టణ యువజన నాయకులు ఎండీ ఫయాజ్ ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి కనీసం ప్రజలకు వివరించే ఆలోచన కూడ ప్రభుత్వ అధికారులకు లేకపోవడం షోచనీయమని అన్నారు.ముస్లిం మైనారిటీ వార్డు అనగానే అధికారులు చిన్న చూపు చూస్తున్నారని మైనారిటీ లను పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రతి వార్డు లో అధికారులు ఏ రకంగా నానైతే వార్డులలో తిరిగి ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారో అదే విధంగా మైనారిటీ లను కూడా పట్టించు కోవాలని అన్నారు. మరియు,30వ వార్డు లో ఎవరైతే లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారో పూర్తిగా విచారణ జరిపి ఇందిరమ్మ ఇండ్లు,గ్యాస్ సబ్సిడీ,మరియు ఖాళీ జాగలో ఇండ్లు కట్టుకోవడానికి, ప్రభుత్వం అందించే ఆర్ధిక సహాయం తో పాటు నూతన రేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేసారు. అలాగే రాజకీయ నాయకుల జోక్యం లేకుండ నేరుగా లబ్ధిదారులకు అందజేయాలనీ అన్నారు.

# యువజన నాయకుడు భాస్కర్ పుట్టినరోజు వేడుకలు

### భాస్కర్ ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు, జనవరి 24 (ప్రజాజ్యోతి ):**

కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసుల భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భాస్కర్ కు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం తనను కరిచిన కాసుల భాస్కర్ కు శాలువా కప్పి, కేక్ అందజేశారు. యువజన నాయకుడు భాస్కర్ ప్రజలకు మరింత సేవ చేయాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అ ధ్యక్షు డు సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి, పార్టీ పట్ట ణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, యువజన నాయకుడు మ హేష్ తదితరులున్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

### గణేష్ ఎంటర్ ప్రైజెస్ ను ప్రారంభించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ డీజీఎం అరవింద్ కర్ల,సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి ):**

నాణ్యమైన వస్తు సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ డీజీఎం అరవింద్ కర్ల,సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహదేవ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని భూమిరెడ్డి హాస్పటల్ ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఎంటర్ ప్రైజెస్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా సూర్యాపేటలో వర్తక వ్యాపారాలు విస్తరిస్తున్నాయని అన్నారు.వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ ఎంటర్ ప్రైజెస్ లో లభించే వస్తు సేవలను వినియోగించుకోవాలని అన్నారు.అనంతరం గణేష్ ఎంటర్ ప్రైజెస్ ప్రొప్రైటర్ ఎల్వీ ప్రసాద్ మాట్లాడుతూ తమ ఎంటర్ ప్రైజెస్ నందు అన్ని కంపెనీల ఎలక్ట్రికల్స్,పెయింట్స్,సానిటరీ వస్తువులు లభిస్తాయని తెలిపారు.తమ షాప్ నందు తక్కువ ధరలలో గ్యారంటీతో కూడిన నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేసి తాము అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఇంటికి కావలసిన అన్ని రకాల వస్తువులు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్,నాయకులు గండూరి కృపాకర్,చల్లా లక్ష్మీకాంత్,కక్కిరేణి చంద్రశేఖర్,ఇమ్మిడి శ్రీనివాస్,చల్లా లక్ష్మీప్రసాద్,చీదేళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 26న ఎస్కేయం ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో వాహన ర్యాలీ

### విలేకరులతో మాట్లాడుతున్న కొల్లూరు రాజయ్య, మంగ నరసింహులు



**ఆలేరు, జనవరి 24 (ప్రజాజ్యోతి ):**

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని దేశ రాజధానిలో రైతులు చేపట్టిన దీక్షలకు మద్దతుగా ఎస్కేయం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ట్రాక్టర్, మోటార్ సైకిల్ లతో వాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎస్కేయం నాయకులు కొల్లూరు రాజయ్య, మంగ నరసింహులు, కళ్లెపు అడవయ్య, కే ఉప్పలయ్య లు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని రహదారి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దలేవాల్ నువ్వు రక్షించాలని, రైతు వ్యతిరేక నూతన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధాన ముసాయిదాలను ఉపసంహరించుకోవాలని C2+50 శాతంతో పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రైతులకు వ్యవసాయ కార్మికులకు రుణమాఫీ వర్తింపజేస్తూ చట్టం చేయాలని, విద్యుత్తును ప్రైవేటీకరించొద్దని, స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయరాదని, 3 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న ట్రాక్టర్, వాహన, మోటార్ సైకిల్ లో ర్యాలీలను జిల్లా స్థాయిలో, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంయుక్త కిషన్ మోర్చా భాగస్వామ్య సంఘాలు సమావేశమై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మామిడాల సోమన్న, రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, నెమిలి అంజిబాబు తదితరులు ఉన్నారు.

# పలకా, బలపం పట్టాల్సిన బాల్యం.... బట్టీల్లో మగ్గితే ఊరుకోం...!అంటున్న అధికారులు

### ట్యూటర్ ను ఏర్పాటు చేసిన ఇటుక బట్టీ యజమాని





**మిర్యాలగూడ, జనవరి 24,( ప్రజాజ్యోతి ):**

పలక,బలపం పట్టి చదువుకోవాల్సిన చిన్నారి చేతులు... బట్టీల్లో మగ్గిపోతే ఊరుకోమన్నారు...మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలు. మిర్యాలగూడ మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇటుక బట్టీలను సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇటుక బట్టీలు పనిచేస్తున్న ఒరిస్సా కార్మికుల పిల్లలు విద్యకు దూరంగా ఉండటం చూసి మండిపడ్డ ఎంఈఓ బట్టి యజమాని మేరావత్ సైదా నాయక్ తో మాట్లాడి వారికి విద్య నేర్పేందుకు వెంటనే ట్యూటర్ని ఏర్పాటు చేయాలని కోరారు. బట్టీల వద్ద ఒక రూమ్ లో బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు పలకలు నోటుబుక్కులు అందజేశారు. ఇలాగే వారికి విద్యను అందించాలని ఆదేశించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు నాగేందర్, గోవర్ధన్, ఒరిస్సా కార్మికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు గణతంత్ర దినోత్సవం లో పాల్గొనే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి

**నల్గొండ, జనవరి 24 (ప్రజాజ్యోతి )**

నల్గొండ మున్సిపాలిటీలో శానిటేషన్ వాటర్ సప్లై ఇతర విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవం లో పాల్గొనే భాగ్యం లేకపోవడం దురదృష్టకరమని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు నల్లగొండ పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి సలీం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై శుక్రవారం నల్గొండ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల గణతంత్ర వేడుకలు జరుపుకునే ఈ సందర్భంలోనైనా మున్సిపల్ కార్మికులు అందర్నీ మున్సిపల్ కార్యాలయంలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులలో నూటికి 90 శాతం మంది దళిత వర్గాలే శానిటేషన్ పనిని చేస్తున్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన కనీస వేతనాలు పని ప్రదేశాల్లో భద్రత ఇతర సౌకర్యాలు అందకపోయినా, స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని జెండాల ముందు క్లీనింగ్ చేయించుకోవడం, ముగ్గుతో లైనింగ్ చేయించుకోవడం కార్మికులతో చేయించుకున్న, జాతీయ జెండాలు ఎగరవేసే కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులను మున్సిపల్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో పాలుపంచుకో నీయకపోవడం వివక్షతో కూడుకున్నదని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులే ఈ రకమైనటువంటి వివక్షకు సరి అయినది కాదు. ఈ సందర్భంగా పంపిణీ చేసే స్వీట్లలో కూడా కార్మికులకు కార్యాలయంలో కాకుండా పని ప్రదేశాలలో పంపిణీ చేయడం సరైనది కాదు అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు దళిత మున్సిపల్ కార్మికుల పట్ల వివక్ష విడనాడి కార్మికులందరు స్వాతంత్ర గణతంత్ర దినోత్సవల సందర్భంగా జరిగే జెండా ఆవిష్కరణలో పాల్గొనే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ పేర్ల సంజీవ, ఉపాధ్యక్షులు జీడిమెట్ల నరసింహ, పందుల లింగయ్య, ఇస్రం పాండు, సహాయ కార్యదర్శులు చింతకాయల సంతోష్, అల్లాడి శ్రీదేవి, శ్రవణ్ కుమార్, గాదరి మంజుల, చిక్కుల రాములు, కందికంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడులో 122 గొలుసుకట్టు చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు

**సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు శివన్నగూడెం రిజర్వాయర్ నుంచి సాగునీరు**

**రిటైర్డ్ సాగునీటి ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి తో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష**

**రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జతో రాజగోపాల్ రెడ్డి ఫోన్ చర్చలు**



*సంస్థాన్ నారాయణపురం, జనవరి 24, (ప్రజాజ్యోతి) :*

మునుగోడు నియోజకవర్గం లో సాగు నీటి కోసం 122 గొలుసు కట్టు చెరువులను అభివృద్ధి చేయడం, శివన్న గూడెం రిజర్వాయర్ నుంచి సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు సాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సాగునీటి రంగంలో అనుభవమున్న తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి తో సాగునీటిపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మొదటి విడతగా నియోజకవర్గంలోని 122 గొలుసుకట్టు చెరువులను , 18 చెక్ డ్యామ్లను, 19 సబ్ సర్ఫేస్ డైగ్స్ లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే శివన్నగూడెం రిజర్వాయర్ ద్వారా వచ్చే నీటితో సంస్థాన్ నారాయణపురం మండలం చౌటుప్పల్ మండలంలోని చెరువులన్నింటిని కాలువల ద్వారా నీటితో నింపడానికి సమీక్షలు చేశారు. మరోవైపు వర్షపు నీటిని ఒడిసి పట్టి చెరువుల్లోకి మళ్ళించడం, రిజర్వాయర్ల ద్వారా వచ్చే నీటిని కూడా చెరువులను నింపడానికి కృషి చేయడం కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 122 చెరువులలో 100 ఎకరాల విస్తీర్ణం ఉన్న 32 చెరువులు, 50 ఎకరాల నుంచి 100 ఎకరాల మధ్య ఉన్న 46 చెరువులు, 50 ఎకరాల లోపు ఉన్న 44 చెరువులను మొదటి విడతగా వచ్చే వర్షాకాలం లోపు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గొలుసు కట్టు చెరువుల ద్వారా ఒక చెరువు నుంచి మరో చెరువుకు ఫీడర్ ఛానల్ ను అభివృద్ధి చేయడం చెరువుల్లో మట్టిని కంప చెట్లను తొలగించడం కట్టలను మరమ్మతులు చేయడం వంటి పనులన్నింటినీ పూర్తి చేయడానికి ప్రణాళికను రచిస్తున్నట్లుగా తెలిపారు. ఈ విషయాలపై నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బోజతో మంతనాలు జరిపారు. త్వరితగతిన ఈ చెరువులలో మరమ్మతు చేయాలని కోరినట్లు తెలిపారు. గొలుసు కట్టు చెరువులు పూర్తయితే మునుగోడు నియోజకవర్గం ఎప్పుడు పంటలతో సస్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్ పై ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**



*తుంగతుర్తి, జనవరి 24, (ప్రజాజ్యోతి)*

ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ ను అభినందించాల్సింది పోయి ప్రతిపక్షాలు విమర్శలు చేస్తూ అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింత కుంట్ల వెంకన్న అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజక వర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో కొంతమంది చిల్లర బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన లేక అసత్య ప్రచారంతో పేద ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం పరిపాలించిన పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రోజైనా రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతులకు బోనస్ ఇద్దామన్న ఆలోచన గాని చేశారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు 1300 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు మందుల సామేలు పై చిల్లర రాజకీయాలు చేయడం హాస్యాస్పదమన్నారు. ప్రతిపక్షాల చిల్లర రాజకీయాల వల్ల ఎమ్మెల్యే గౌరవ ప్రతిష్టలకు ఎలాంటి భంగం కలిగించవని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మందుల మందుల సామెల్ వైపు ఉన్నారని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు. ప్రతిపక్ష నాయకులు ఒక దళిత ఎమ్మెల్యే పై దళిత బందు దళారులతో అంచిత వ్యాఖ్యలు చేయించడం సబబు కాదన్నారు. ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే పెద్ద నాయకులమవుతాం అనుకోవడం వారి అవివేకమని, వారిని ప్రజలు విశ్వసించే స్థాయిలో లేరన్నారు. ఇసుక మాఫియా, దళిత బంధు, భూ దందాలు అన్ని కుంభకోణాలు గత ప్రభుత్వంలో జరిగిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. మరోసారి దళిత ఎమ్మెల్యే కదా అని చిల్లర వ్యక్తులు సమస్యలు సృష్టించాలని ఆలోచనకు వస్తే రాబోయే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరిస్తూ ఎమ్మెల్యే మందుల సామెల్ కు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పటికీ అండగా ఉంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిరంజీవి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్ కాస్ట్రో, సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, బొంకురి రంజిత్, బొంకూరి నాగయ్య,నాగరాజు, సుమన్, జలంధర్,పరశురాం, ధడక్ చంటి, మల్లెపాక నాగరాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ లో కేవలం దరఖాస్తులేనా

**పథకాలకు ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలి**

**సంక్షేమ పథకాలు ఇచ్చేది లేదా**

**ఆలేరు బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ డైరెక్టర్ కుండే సంపత్**



*ఆలేరు, జనవరి 24 (ప్రజాజ్యోతి):*

కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేయడం కొరకై ఇప్పటికే ప్రజా పాలన పేరుతో ఒకసారి దరఖాస్తులు స్వీకరించి మళ్ళీ దరఖాస్తులు ఎందుకు అడుగుతున్నారని, అసలు కేవలం ఈ ప్రభుత్వంలో దరఖాస్తులేనా..? పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చేది లేదా అని ఆలేరు మాజీ మార్కెట్ డైరెక్టర్ కుండే సంపత్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదట ప్రజా పాలన పేరుతో ఒకసారి దరఖాస్తులు తీసుకున్నారు. మరల మరోసారి ఇంటి సర్వే పేరుతో ప్రజలతో సర్వే చేశారు. ప్రస్తుతం పథకాల పేరుతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటూ అమాయకపు పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభల్లో రెండు రోజులుగా అధికారులను ఎక్కడికి అక్కడ నిలదీసిన సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని, పథకాల ఎంపికలో నిలదీసిన ప్రజలపై పలు చోట్ల కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు తెగబడుట ఏమిటని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు గ్రామం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలొ 6.వ వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య అంకిరెడ్డి క్రిష్ణ, రాయపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలపై లైంగిక దాడికి పాల్పడితే కఠిన శిక్షలు

**–జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్**



*హుజూర్ నగర్ జనవరి 24 (ప్రజా జ్యోతి)*

మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడితే యావజ్జీవ కారాగార శిక్ష మరణశిక్ష లాంటి కఠినమైన శిక్షలు ఉన్నాయని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాల,కళాశాల యందు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ప్రకారం లింగ వివక్ష నేరమని, గర్భస్థ శిశువు మగ లేక ఆడ అని నిర్ధారించకూడదన్నారు. అటువంటి చర్యలకు పాల్పడిన వారు శిక్షార్హులన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం లింగ వివక్ష చూపకూడదు అన్నారు. గతంలో మహిళల పట్ల అనేక ఆంక్షలు ఉండేవని అక్షరాస్యత మూలంగా ఇప్పుడు అవి తగ్గటం సంతోషదాయకమన్నారు. ప్రతి పురుషుడు విజయం వెనక స్త్రీ హస్త ఉంటుందనేది అక్షర సత్యం అన్నారు. మహిళ ఓపికలో భూమాత తో సమానమని కొనియాడారు. బాలికల రక్షణ కొరకు బాల్య వివాహ నిరోధక చట్టం, వరకట్న వేదింపుల నిరోధక చట్టం, పోక్సో చట్టం లాంటి అనేక చట్టాలు అమలులో ఉన్నాయని వాటి ద్వారా బాలికలకు అనేకమైన హక్కులు ప్రయోజనాలు లభింప చేశారని ఆయన వివరించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఏ జి పి లు రేణుకా దేవి, సురేష్ కుమార్,న్యాయవాదులు ఎమ్మెస్ రాఘవరావు, రామలక్ష్మారెడ్డి, చనగాని యాదగిరి, నాగేష్ రాథోడ్,రమణారెడ్డి, ఒట్టికూటి అంజయ్య, శంకర్, ప్రదీప్తి, సంధ్య, దీపిక, శ్రీను నాయక్, కళాశాల ప్రిన్సిపల్ రెహానా బేగం, చైల్డ్ వెల్ఫేర్ శాఖ నుండి సాయి, వంశీ తదితరులు బాలికలకు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ సిబ్బంది, పాఠశాల కళాశాల ఉపాధ్యాయ అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హ్వత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**ములకలపల్లి రాములు**



*మునగాల జనవరి 24( ప్రజా జ్యోతి ):-*

ప్రజా పాలన సందర్భంగా కొక్కిరేణి గ్రామంలో నాలుగో రోజు గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయటం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు మాట్లాడుతూ ప్రజాపాలన సభలో కేవలం దరఖాస్తులు మాత్రమే చదివి లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం సరైనది కాదని వారు విమర్శించారు కేవలం ప్రచార ఆర్భాటమే ప్రజాపాలన తప్ప ఒరిగిందేమీ లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని మెమొరండం సమర్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మేదరమట్ల వెంకటేశ్వరరావు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు ,మాజీ సర్పంచ్ రావుల పేట వెంకన్న , మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు అశోక్ కుమార్, పోటు దుర్గారావు, పోటు వెంకట్రామయ్య, నూక రంగయ్య, దేవర నరసింహారావు, నిడిగొండ శంబయ్య ,ములకలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి

**––నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్**



*నకిరేకల్, జనవరి 24 (ప్రజాజ్యోతి)*

ప్రజలంతా వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఇలా షోరూం ఎదురుగా వార్డు సభను నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలు ఇక్కడ ఉన్న రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన వారే కాకుండా మిగిలిన వారు కూడా తిరిగి కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలను పర్యవేక్షించిన తర్వాత వారికి కూడా రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గర్షకోటి సైదులు, యాసారపు లక్ష్మి వెంకన్న, గాజుల సుకన్య, పోతుల సునిత రవీంధర్, బానోతు వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ వెంకన్న, లింగాల వెంకన్న , కొండ శంకర్, యాసారపు శ్రీను, మున్సిపల్ కమిషనర్ బాలయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*నకిరేకల్,జనవరి 24 (ప్రజా జ్యోతి)*



మండలంలోనీ చందుపట్ల గ్రామానికి చెందిన ఇమడపాక వెంకన్న ఎల్లమ్మ ల చిన్న కుమార్తె చిన్నారి ఇమడపాక సింధుశ్రీ అనారోగ్యంతో శుక్రవారం మరణించింది.ఆ పార్థీవ దేహానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నకిరేకల్ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ మాల వేసి, నివాళులు అర్పించారు .కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయలను హార్దిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల గ్రామ మాజీ యంపిటిసి పుట్ట సరిత సత్యనారాయణ, ఎస్సీ సెల్ నకిరేకల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సైదులు, నాయకులు. ఎస్.కె సలీం, జిల్లా బాబు,కొత్తపల్లి ఎల్లయ్య, పంది నాగయ్య, పంది కృష్ణ,దొర్షల వెంకన్న, గంట రమేష్ ఇమడపాక కిషోర్, ఇమడపాక పరుషరా ములు, ఇమ్మటి నాగయ్య, మంగినేపల్లి శివ, పంది ఏడుకొండలు, మాగి వెంకయ్య, ఇమడపాక ఎల్లయ్య, కొత్తపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా కొరకు ప్రత్యేక ప్రార్థనలు



*కోదాడ టౌన్, జనవరి 24 ( ప్రజా జ్యోతి ):*

పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో అమెరికాలో కార్పోనియా రాష్ట్రాలలో తగలబడుతున్న అడవులు ఇండ్లను ప్రమాదంలో మరణించిన నిరాశలైపోయి రోడ్డున పడిన వారి కొరకు ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు. ధనవంతులు అందగాళ్ళు బలవంతులను తేడా లేకుండా ప్రతి ఒక్కరి విలువైన గృహాలు అగ్నికి ఆవుతైపోతుంటే గుండె తరుముక్కుపోతుంది. ఆకస్మిక ప్రమాదాల నుంచి తప్పించాలని ప్రజలు వాతావరణ సంబంధమైన మార్పులకు అనుగుణంగా జీవించాలని ప్రత్యేక చేశారు త్వరగా రెండు రాష్ట్రాలు కోలుకోవాలని ప్రభువును వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ సుందర్రావు ప్రభుదాస్ రాజేష్ దేవ సహాయం డేవిడ్ రాజు సుధాకర్ రాజు రవికాంత్ జాషువా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డా.పగిడాల జలంధర్ రెడ్డి

*భువనగిరి,జనవరి 24 (ప్రజాజ్యోతి)*



హైదరాబాదులోని తుర్క యంజల్ శుభం కన్వెన్షన్ హాల్లో,తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ 25 జిల్లాల పాఠశాల,ప్రతినిధులు హాజరై నూతన అసోసియేషన్ ఏర్పాటు చేశారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ,సంఘం జాతీయ అధ్యక్షులు,ఎంపీ,ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన,విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన వారు, వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, తల్లి దండ్రులకు,ఫీజులు అందు బాటులో ఉంచడానికి,బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ హామీ ఇస్తుందని తెలిపారు.అదే విధంగా పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.అలాగే నాపై నమ్మకంతో,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి,రాష్ట్ర కమిటీ కీ,వివిధ జిల్లాల అధ్యక్షులకు, పాఠశాల కరెస్పాండెంట్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

**––నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

*నకిరేకల్, జనవరి 24( ప్రజా జ్యోతి )*



గ్రామ సభలో వినిపించే పేరు జాబితాలో పేరు లేకపోతే ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం ఉందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న సంక్షేమ పథకాలను విమర్శించే పనిలో ఉన్నారని, వారి విమర్శలను ప్రజలు ఎవరూ పట్టించుకోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ఇండ్ల విషయంలో స్వయంగా పరిశీలించిన తర్వాతనే అర్హత ఉన్న వారికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యానాల శేఖర్ రెడ్డి, ముసుకు పుల్లయ్య, మండల వ్యవసాయ అధికారి జానీమీయా, ఏపీవో రమణయ్య, ఏఈఓ విక్రమ్ సందీప్, గ్రామపంచాయతీ కార్యదర్శి సరస్వతి పాల్గొన్నారు. తాటికల్ గ్రామసభలో ఎంఈఓ మేకల నాగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, ఏఈఓ లింగయ్య, నాయకులు గాదగోని కొండయ్య, మాజీ ఎంపీటీసీ మిర్యాల చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## రణరంగంగా ప్రజాపాలన గ్రామసభ

**టెంట్ ,కుర్చీలను పడవేసి అధికారులను భయభ్రాంతులకు గురిచేసిన గ్రామస్తులు**

**తలుపు వేసుకొని దాక్కున్న కార్యదర్శి**

**రూరల్ సిఐ ఆధ్వర్యంలో సాగిన గ్రామసభ**

*కోదాడ టౌన్, జనవరి 24 ( ప్రజా జ్యోతి ):*

కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో ప్రజా పలన గ్రామసభ శుక్రవారం రణరంగంగా మారింది. గ్రామ సభ మొదలు కావడంతో ముందుగానే గ్రామస్తులు లిస్టులో ఉన్న పేర్లను తెలుసుకున్నారు ఆగ్రహంతో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలి అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ టెంట్ ను, కుర్చీలను కిందపడ వేసి అధికారులను భయభ్రాంతులకు గురి చేయడంతో కార్యదర్శి బాలరాజు తన కార్యాలయంలో తలుపు వేసుకుని దాక్కో వల్సిన దుస్థితి ఏర్పడింది.. . సర్వే చేశారు గా మా పేర్లు ఎలా తొలగిపోతాయని అధికారులను ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సీఐ రజితారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించి గ్రామ సభను తిరిగి నిర్వహించారు. గ్రామసభలు అధికారులు గతంలో ఉన్న సంక్షేమ పథకాల పేర్లను చదివి వినిపించారు. గ్రామంలో అనర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవారు పేదవారిగానే ఉంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మరి కొంతమంది గతంలో ఉన్న సంక్షేమ పథకాల లిస్ట్ లో వచ్చిన పేర్లను చదవగా కొంతమంది అధికారులపై దూసుకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో తోపులాట జరిగి ఒకరిని ఒకరు కొట్టుకున్నారు ఎంపీడీవోవో రామచంద్రరావు, ఎంపీఓ పాండురంగన్న లతో గ్రామస్తులతో వాగ్వాదానికి దిగారు. సీఐ రజిత రెడ్డి జోక్యంతో పరిస్థితి చెక్కబడింది. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలకు అప్లై చేసుకోవాలి అని అధికారులు కోరారు. గ్రామంలో భూస్వాములకు , అనర్హులకు సంక్షేమ పథకాలు కేటాయించవద్దని పలువురు నాయకులు కోరారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవి, తదితరులు పాల్గొన్నారు.





## నేడు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**–ముఖ్య అతిథిగా పాల్గొన్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

*మునగాల జనవరి 24 ప్రజా జ్యోతి ):–*

మునగాల మండల పరిధిలోని ముద్దుల చెరువు స్టేజి వద్ద గల రేణుక సహస్ర గార్డెన్స్ వెంచర్ లో బిఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మునగాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరవుతున్నార న్నారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల యూత్ నాయకులు, గ్రామ యూత్ నాయకులు, వివిధ హోదాలలో ఉండే ప్రతి టిఆర్ఎ స్ పార్టీ కార్యకర్త హాజరుకావాలని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

